RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 269 సోమవారం 29 - 04 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## మీ కంటే

# డబుల్ మీటింగ్ పెడతాం

- కేసీఆర్ నీది నోరా.. మోరీనా?
- తెలంగాణను కేసీఆర్ మొత్తం దోచుకుతిన్నారు.
- తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ సొంతం కాదు
- వెయ్యి జన్మలు ఎత్తినా బీఆర్ఎస్ అధికారంలోకి రాదు
- బీఆర్ఎస్ ఆగం చేసిన తెలంగాణను కాంగ్రెస్ గాడిలో పెడుతోంది
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



బీఆర్ఎస్ రజతోత్సవ సభలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. అసలు కేసీఆర్ ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదంటూ విమర్శించారు కోమటిరెడ్డి. నల్లగొండ కలెక్టరేట్ లో అదనపు బ్లాక్ కు శంకుస్థాపన చేసిన మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.దీనిలో భాగంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'తెలంగాణకు కాంగ్రెస్ విలన్ అని కేసీఆర్ అంటున్నాడు. సోనియా గాంధీ కాలు మొక్కాడు కేసీఆర్. కేసీఆర్ నీది నోరా.. మోరీనా?, తెలంగాణను మొత్తం దోచుకుతిన్నారు. దళితుడిని సీఎం చేస్తానని , మూడెకరాలు ఇస్తానని మోసం చేయలేదా ?, కేసీఆర్.. మేం అనుకుంటే నల్గగొండలో నీకంటే డబుల్ మీటింగ్ పెడతాం. ధరణితో ఏం మోసాలు చేశారో అన్నీ బయటపడతాయి' అని మంత్రి కోమటిరెడ్డి విమర్శించారు.

**తెలంగాణ.. బీఆర్ఎస్ సొంతం కాదు**

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. - మిగతా 2 లో

## అంగన్‌వాడీల ద్వారా కిషోర బాలికలకు

# చిక్కీలు, చిరుధాన్యాల పట్టీలు



- అంగన్‌వాడీలకు సరఫరా అవుతున్న ఆహారంలో మార్పులు, చేర్పులు
- పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఆసిఫాబాద్, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ పథకాన్ని అమలు
- ప్రతి మూడు నెలలకోసారి పూర్తిస్థాయి సమీక్ష
- 23 మొబైల్ అంగన్‌వాడీ వాహనాలను ఏర్పాటు చేసి అర్హులందరికీ గుడ్లు, ఆహారం

మంత్రి సీతక్క అంగన్‌వాడీలకు సరఫరా అవుతున్న ఆహారంలో మార్పులు, చేర్పులు చేస్తాం. 14 నుంచి 18 ఏండ్లలోపు కిషోర బాలికలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పల్లిపట్టీ, చిరుధాన్యాల పట్టీలు అందిస్తాం. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఆసిఫాబాద్, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ పథకాన్ని అమలు చేస్తాం.మహిళా శిశు సంక్షేమ శాఖలోని అన్ని విభాగాలు నిర్దిష్ట గడువును నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని మంత్రి సీతక్క అన్నారు. చివరి నిమిషంలో నిర్ణయాలు తీసుకోవడం వల్ల శాఖకు కేటాయించిన బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోలేకపోతున్నామని చెప్పారు. అందువల్ల - మిగతా 2 లో

## మే 2న ప్రధాని చేతుల మీదుగా

# అమరావతి పునఃప్రారంభం!

- అప్పట్లో ఐటీని ప్రమోట్, ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నాం
- విట్ కాలేజ్ లో వి.లాంచ్ ప్యాడ్‌లో 2025 స్టార్ట్ అప్ ఎక్స్ పో కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు
- ఒకప్పుడు ప్రభుత్వ అటెండర్ ఉద్యోగానికి కూడా డిమాండ్, ఇప్పుడు ఐటీ ఉద్యోగానికే డిమాండ్




మే 2న ప్రధాని మోదీ అమరావతికి వస్తున్నారని, ప్రధాని చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభం కాబోతోందని సీఎం చంద్రబాబు అన్నారు. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశానని, ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నానని అన్నారు. హైదరాబాద్‌లో 14 నెలల్లో హైటెక్ సిటీ పూర్తి చేశామని,భవిష్యత్ అంతా - మిగతా 2 లో

## ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని

# నిర్లక్ష్యం చేశారు

- వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డిపై మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం
- ఐదేళ్లలో రైతు సమస్యలను పరిష్కరించడంలో జగన్ విఫలం
- కాలవగట్లను రహదారులుగా మార్చే పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన



వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డిపై మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లలో రైతు సమస్యలను పరిష్కరించడంలో జగన్ విఫలం అయ్యారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.ఏపీలో ఐదేళ్లపాటు వ్యవసాయ రంగాన్ని మూతవేసిన వైసీపీ వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. సోమవారం పాలకొల్లు మండలం లంకలకోడేరు, వెంకటాపురం గ్రామాల్లో కాలవగట్లను రహదారులుగా మార్చే పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా - మిగతా 2 లో

## ఏపీలో మరిన్ని

# నామినేటెడ్ పోస్టులు భర్తీ




- పలు నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసిన సీఎం చంద్రబాబు
- ఏపీలో 10 జిల్లాలకు సహకార బ్యాంకు ఛైర్మన్ల నియామకం
- నామినేటెడ్ పదవుల పందేర
- 30 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన
- 3 విడతల్లో కలిపి 115 మందిని భర్తీ

రాష్ట్రంలో మరిన్ని నామినేటెడ్ పోస్టులను సీఎం చంద్రబాబు భర్తీ చేశారు. 10 జిల్లాలకు సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్లను భర్తీ చేస్తూ సీఎం నిర్ణయం తీసుకున్నారు. రెడ్డి సామాజికవర్గానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ నియామకాలు చేపట్టారు.శ్రీకాకుళం డీసీసీబీ ఛైర్మన్‌గా శివ్వల సూర్యనారాయణ (టీడీపీ), విశాఖ డీసీసీబీ ఛైర్మన్‌గా కోన తాతారావు (జనసేన), విజయనగరం డీసీసీబీ ఛైర్మన్‌గా కిమిడి నాగార్జున (టీడీపీ), గుంటూరు డీసీసీబీ ఛైర్మన్‌గా మాకినేని మల్లికార్జునరావు (టీడీపీ), కృష్ణా జిల్లా డీసీసీబీ ఛైర్మన్‌గా నెట్టెం రఘురామ్ (టీడీపీ)ను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా నెల్లూరు డీసీసీబీ ఛైర్మన్‌గా ధనుంజయ రెడ్డి, చిత్తూరు జిల్లాకు అమస రాజశేఖర్ రెడ్డి, అనంతపురం డీసీసీబీ ఛైర్మన్‌గా కేశవరెడ్డి, కర్నూలు డీసీసీబీ ఛైర్మన్?గా డి.విష్ణువర్ధన్ రెడ్డి, కడప జిల్లాకు సూర్యనారాయణ రెడ్డిని నియమించారు. ప్రస్తుత నియామకాల్లో రెడ్డి సామాజికవర్గానికి అధిక ప్రాధాన్యం - మిగతా 2 లో


# పద్మభూషణ్ పురస్కారం అందుకున్న బాలయ్య


2లో

- ఆయన చేసిన సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' పురస్కారం
- పంచె కట్టులో 'పద్మ' అవార్డుల వేడుకకి బాలయ్య
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేత

# కర్రెగుట్టల్లో భద్రతా దళాల కూంబింగ్

- కర్రెగుట్టలో మావోయిస్టుల కోసం జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు
- పెట్టని కోటగా ఉన్న కర్రెగుట్టల్లో వారి రహస్య స్థావరాల్లోకి భద్రతా బలగాలు


2లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
మంగళవారం 29 - 04 - 2025



# ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేశారు



మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో రైతులను పూర్తిగా విస్మరించిన జగన్‌కు, ఆ పార్టీకి రాజకీయాల్లో ఉండే అర్హత లేదని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రైతుల రహదారుల కోసం ఒక్క తట్ట కంకర వేయలేదని మండిపడ్డారు. కాల్వల్లో ఒక తట్ట పూడిక మట్టి తీసింది లేదని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్రానికి వైసీపీ అవసరం లేదని.. ఆ పార్టీకి ఓట్లు అడిగి అర్హత లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు చేశారు.

## పద్మభూషణ్ పురస్కారం అందుకున్న బాలయ్య



గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే. నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు.గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే. నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. సోమవారం రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. పంచె కట్టులో 'పద్మ' అవార్డుల వేడుకకి హాజరయ్యారు బాలకృష్ణ. తండ్రి నందమూరి తారకరామారావు అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ఎదిగారు బాలయ్య. గతేడాది 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఎంతో మందికి సాయం అందిస్తున్నారు. ఆయన చేసిన సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రకటించింది.కోలీవుడ్ హీరో అజిత్ సైతం పద్మభూషణ్ అవార్డు అందుకున్నారు. తాను పద్మ పురస్కారానికి ఎంపికైన సమయంలో అజిత్ భావోద్వేగానికి గురైన సంగతి తెలిసిందే. "ఈ శుభవార్తను వినేందుకు నా తండ్రి జీవించి ఉంటే బాగుండుదనిపిస్తోంది. ఆయన ఎంతో గర్వపడేవారు" అని పేర్కొన్నారు.

## కర్రెగుట్టల్లో భద్రతా దళాల కూంబింగ్



కర్రెగుట్టల్లో మావోయిస్టుల కోసం భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. ములుగు జిల్లా వెంకటాపురం పోలీసు సర్కిల్‌కు సరిహద్దుగా ఉన్న నల్లరాతి గుట్టలో భారీ సొరంగాన్ని గుర్తించిన విషయం తెలిసిందే. మరోవైపు ధమరి జిల్లాలోని ఖల్గారి పోలీస్ స్టేషన్ పరిధిలో సలేభట్–చమెండా అడవుల్లో డీఆర్జీ, సీఏఎఫ్ బృందాలు కుక్కర్ బాంబులు, పైపు బాంబులు, ఓ టిఫిన్ బాంబు తదితర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ సూరజ్ సింగ్ పరిహార్ తెలిపారు.వెంకటాపురం మండలంలోని తాపాల నిచ్చెన సాయంతో కర్రెగుట్టల్లోకి బలగాలు చొచ్చుకెళ్లాయి. చెలిమల, ముకునూరు అడవిలో కూంబింగ్‌ను నిర్వహిస్తూ ముందుకు సాగాయి. రాత్రి సమయంలో మావోయిస్టుల కదలికలను గుర్తించేందుకు పోలీసులు వెలుతురును వ్యాప్తి చేసే బాంబులను ఉపయోగిస్తున్నారని మంగవాయి, ముకునూరుపాలెం గ్రామస్థులు చెబుతున్నారు. కాగా శనివారం ములుగులోని వెంకటాపురం పోలీస్? సర్కిల్?కు సరిహద్దుగా ఉన్న నల్లరాతి (బెడెం) గుట్టలో భారీ సొరంగాన్ని గుర్తించిన విషయం తెలిసిందే. ఒక్కొక్కరే వెళ్లగలిగేలా ఉన్న రాతి సొరంగం మార్గంలో దాదాపు 80 అడుగులు లోపలికి వెళ్లి కోబ్రా, సీఆర్పీఎఫ్? బలగాలు విశాలంగా ఉన్న ప్రాంతాన్ని చూసి విస్తుపోయారు.

## మోదీ అఖిలపక్ష భేటీకి రాకపోవడం బాధాకరం



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. పహల్గాం ఉగ్రదాడిపై చర్చించేందుకు ఏప్రిల్ 23న ఢిల్లీలో ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశానికి మోదీ గైర్హాజరు కావడాన్ని ఆయన తప్పుపట్టారు. "అన్ని పార్టీల ముఖ్య నేతలు ఆ సమావేశానికి వచ్చారు. కానీ ప్రధాని మోదీ రాకపోవడం బాధాకరం. బిహార్‌లో రాజకీయ ప్రసంగం ఇవ్వడానికి మాత్రం ఏప్రిల్ 24న మోదీజీ వెళ్లారు. అఖిలపక్ష సమావేశానికి హాజరై ప్రభుత్వం వద్దనున్న ప్రణాళికను ప్రధాని వివరించి ఉండాల్సింది. మా నుంచి ఎలాంటి సహకారం కావాలో అడిగి ఉండాల్సింది" అని ఖర్గే వ్యాఖ్యానించారు. సోమవారం రాజస్థాన్‌లోని జైపూర్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'సంవిధాన్ బచావో' ర్యాలీలో పాల్గొని పార్టీ చీఫ్ ప్రసంగించారు."కాంగ్రెస్ పార్టీలోని ప్రతీ నేతకు భారతదేశమే ముఖ్యం. అదే పరమావధి. దేశం తర్వాతే పార్టీలు, మతాలు. దేశం కోసం మనమంతా ఏకమై నిలవాలి. దేశం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను అందరూ సమర్థించాలి. కాంగ్రెస్ పార్టీ ఐకమత్యం గురించి చెబుతుంటే బీజేపీ విభజనవాదంతో ముందుకుపోతోంది. భారతదేశంలో రాజ్యాంగమే అత్యున్నతమైంది. దాని ప్రకారమే దేశంలోని ప్రజాస్వామిక వ్యవస్థలు నడుస్తాయి. అంబేద్కర్ రాసిన రాజ్యాంగ శక్తి వల్లే టీ అమ్ముకునే వ్యక్తి కూడా ప్రధానమంత్రి కాగలిగారు. పహల్గాం ఉగ్రదాడితో మనదేశం ప్రతిష్ఠకు భంగం కలిగింది. అటువంటి కష్టకాలంలో ప్రధాని మోదీ బిహార్‌లో ఎన్నికల ప్రచారం చేయడం దారుణం. మోదీ సర్కారు వల్ల మన దేశానికి ద్రవ్యోల్బణం, నిరుద్యోగమే మిగిలాయి. అలాంటి పాలకులు దేశాన్ని బలహీనపరుస్తారు. మోదీజీ 56 ఇంచుల ఛాతీ చిన్నదైపోయింది.

# మే 2న ప్రధాని చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభం!

**మొదటిపేజీ తరువాయి**

ఐటీ దేనని అపట్లో పిలుపు ఇచ్చానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం విట్ కాలేజ్ లో వి.లాంచ్ ప్యాడ్‌లో–2025 స్టార్ట్ అప్ ఎక్స్ పో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశముఖ్ బ్లాక్ నూతన భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడికెళ్లినా భారతీయులుంటారని, అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారని అన్నారు. తెలుగువాళ్ల జనాభా 5 శాతమే.. ఐఐటీల్లో సీట్లు మాత్రం 20 శాతం మనోళ్లవే అని వ్యాఖ్యానించారు.

**మే 2న ఏపీకి ప్రధాని..**

మే 2న ప్రధాని మోదీ అమరావతికి వస్తున్నారని, ప్రధాని చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభం కాబోతోందని సీఎం



చంద్రబాబు అన్నారు. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశానని, ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నానని అన్నారు. ఒకప్పుడు ప్రభుత్వ అటెండర్ ఉద్యోగానికి కూడా డిమాండ్ ఉండేదని, ఇప్పుడు ఐటీ ఉద్యోగానికే డిమాండ్ ఎక్కువగా ఉందని అన్నారు. విట్ అమరావతిలో 95 శాతం ప్లేస్‌మెంట్లు వస్తున్నాయని చంద్రబాబు అన్నారు.

**భారత్ జోలికి వస్తే మటాష్**

భారత్ జోలికి ఎవరైనా వస్తే మటాష్ అయిపోతారని, భారత్‌ను ఉగ్రవాదం ఏం చేయలేదని సీఎం అన్నారు. రాబోయే రోజుల్లో భవిష్యత్ అంతా దేనని, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పారదర్శకత తీసుకొచ్చామన్నారు. స్వర్ణాంధ్ర–2047కు రోడ్ మ్యాప్ సిద్ధం చేశామని చెప్పారు. పహల్గామ్‌లో ఉగ్రదాడి ఘటన దారుణమైందని, భారత్ జోలికి వస్తే మటాష్ అయిపోవాల్సిందేనని ఆయన మరోసారి స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ప్రజలు సంఘటితంగా ఉండాలని, తీవ్రవాదం సమస్యలు భారత్‌ను ఏం చేయలేవని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్, తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో మరిన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ

**మొదటిపేజీ తరువాయి**

ఇచ్చారు.శ్రీకాకుళం జిల్లాకు సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్?గా అవినాష్ చౌదరి, విశాఖకు కోట్ని బాలాజీ, విజయనగరంకు గొంప కృష్ణ, గుంటూరుకు వర్తనం హరిబాబులను ఎంపిక చేశారు. కృష్ణా జిల్లాకు బండి రామకృష్ణ, నెల్లూరు జిల్లాకు జి.నాగేశ్వరరావు, చిత్తూరు జిల్లాకు సుబ్రహ్మణ్యం నాయుడులను నియమించారు. అనంతపురం జిల్లాకు నెట్టం వెంకటేశ్వర్లు, కర్నూల్ జిల్లాకు నాగేశ్వర యాదవ్, కడప జిల్లాలో యర్రగుండ్ల జయప్రకాష్?లకు అవకాశమిచ్చారు.

**నామినేటెడ్ పదవుల పండగ – 30 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన**

3 విడతల్లో కలిపి 115 మందిని భర్తీ: మరోవైపు ఇప్పటికే పలు విడతలలో వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను చంద్రబాబు ప్రకటించారు. తొలి విడతగా 47, రెండో విడతలో 38 కమిటీలకు ఛైర్మన్లను నియమించారు. అదే విధంగా మూడో విడతలో 30 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించారు. దీంతో 3 విడతల్లో కలిపి 115 మందిని భర్తీ చేశారు. ఇందులో కూడా జనసేన, బీజేపీలకు ప్రాధాన్యం కల్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విడతల వారీగా నామినేటెడ్ పదవుల జాబితాలను విడుదల చేస్తోంది. ఇప్పటికే పలు ప్రభుత్వ రంగ సంస్థలకు ఛైర్మన్లను, డైరెక్టర్లను చంద్రబాబు నాయుడు నియమించారు. మిత్రపక్షాలతో సర్దుబాటులో భాగంగా కొన్ని పదవులను



జనసేన, బీజేపీలకు కేటాయిస్తూ వస్తున్నారు.

# మీ కంటే డబుల్ మీటింగ్ పెడతాం



**మొదటిపేజీ తరువాయి**

తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ సొంతం కాదనే విషయం తెలుసుకుంటే మంచిదని విమర్శించారు. 'వందల కోట్ల అవినీతి సొమ్ముతో మీటింగ్ పెట్టుకున్నారు. జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు ఉత్తమ్, కొమటిరెడ్డి సీఎం స్థాయి నాయకులు. ప్రజలు కేసీఆర్ ను కోరుకుంటున్నారంటే నవ్వుకుంటున్నారు. నిన్ను ఫాంహౌస్ కు ఎందుకు పరిమితం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదు. దమ్ముంటే రా.మీరు నిర్మించిన ప్రాజెక్టులు ఎందుకు కూలిపోతున్నాయి. కేసీఆర్ కుటుంబం లక్షల కోట్లు ఎలా దోచుకున్నారో లెక్కలు చెప్తున్నాం. వెయ్యి జన్మలు ఎత్తినా బీఆర్ఎస్ అధికారంలోకి రాదు. బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు. పదేళ్లలో జిల్లా అభివృద్ధి కుంటుపడింది. జిల్లాలో రైతులకు మేలు జరగలేదు. బీఆర్ఎస్ ఆగం చేసిన తెలంగాణను కాంగ్రెస్ గాడిలో పెడుతోంది. తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో మంచి జరుగుతుంది. కానీ బీఆర్ఎస్ కుటుంబ పాలనలో కాదు. తెలంగాణ కోసం కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి పదవిని త్యాగం చేశారు. నిన్నా మొన్న రాజకీయాల్లోకి వచ్చినోళ్లు కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి గురించి ఏదేదో మాట్లాడుతున్నారు' అని మండిపడ్డారు.

# అంగన్‌వాడీల ద్వారా కిషోర బాలికలకు చిక్కీలు, చిరుధాన్యాల పట్టీలు

**మొదటిపేజీ తరువాయి**

ఎప్పటికప్పుడు బడ్జెట్‌ను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి మూడు నెలలకోసారి పూర్తిస్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తాం. ఈ ఏడాది నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తిచేసే దిశలో పనిచేయాలి. ఆరేండ్లలోపు చిన్నారులంతా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండేలా చూడాలి. ఈ ఏడాది అంగన్‌వాడీల్లో హాజరు శాతం పెరగాలి. పిల్లల హాజరును మరో 30 శాతం పెంచేలా పెట్టుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి. తద్వారా చిన్నారుల్లో పోషకార లోపాన్ని నివారించవచ్చు. పిల్లల దత్తత ప్రక్రియను వేగవంతం చేయాలి. దత్తత ఇచ్చేలోపు, పిల్లల సంరక్షణ బాధ్యతను స్వీకరించేందుకు ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించాలి. ఆ చిన్నారుల సంరక్షణ బాధ్యతలు చూసుకునే వారికి ఆర్థిక చేయూతనిచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం.దివ్యాంగులకు అత్యవసరమైన సర్జరీలను ప్రభుత్వమే చేయిస్తుంది. అనుగుణంగా దివ్యాంగులను గుర్తించి అధికారులు సర్జరీ ఏర్పాట్లు చేయాలి. రాజీవ్ యువ వికాస పథకంలో దివ్యాంగులకు 5 శాతం కేటాయిస్తున్నాం. ఈ అవకాశాన్ని వారు వినియోగించుకోవాలి. కుటుంబంలో దివ్యాంగులుంటే వారి పేరు మీదే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే అంశం పరిశీలనలో ఉంది. అంగన్‌వాడీలకు సరఫరా అయ్యే ఆహార నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు, మరింత రుచి కరంగా మార్చేందుకు ఎన్ఐఎన్, యూనిసెఫ్ వంటి సంస్థలు, నిపుణులతో కమిటీ వేశాం. వారి నివేదిక ఆధారంగా అంగన్‌వాడీలకు సరఫరా అవుతున్న ఆహారంలో మార్పులు, చేర్పులు చేస్తాం. 14 నుంచి 18 ఏండ్లలోపు కిషోర బాలికలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పల్లిపట్టీ, చిరుధాన్యాల పట్టీలు అందిస్తాం. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఆసిఫాబాద్, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ పథకాన్ని అమలు చేస్తాం. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో 23 మొబైల్ అంగన్‌వాడీ వాహనాలను ఏర్పాటు చేసి అర్హులందరికీ గుడ్లు, ఆహారం చేస్తున్నాం. టేక్ హోమ్ రేషన్ ఇవ్వడమే కాకుండా.. ఆ ఇండ్లను



అంగన్‌వాడీ సిబ్బంది సందర్శించి సరఫరా చేసిన ఆహారాన్ని తీసుకుంటున్నారా లేదా పరిశీలించి అవగాహన పెంచాలి. కిశోర బాలికలతో స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేస్తున్నాం. వారికి కూడా పౌష్టికాహారంపై అవగాహన పెంచాలి. మహిళల్లో ఎనిమియాను ఐదు శాతం తగ్గించేల చర్యలు చేపట్టాలి. ప్రతి మండలంలో కనీసం 3 అంగన్‌వాడీ భవనాలను నిర్మించే పనులను ప్రారంభించాలి.' అని అధికారులకు సూచించారు.

# సైనిక వ్యయంలో పాక్‌కు అందనంత దూరంలో భారత్



## దాయాది దేశం కన్నా 9రెట్లు ఎక్కువ!
## భారత్ తగ్గేదేలే! పాకిస్థాన్ కన్నా సైనిక అవసరాల కోసం 9రెట్లు ఎక్కువ ఖర్చు

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ స్వీడన్?కు చెందిన మేధోసంస్థ స్టాక్ హెూమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్?స్టిట్యూట్ నివేదికలో కీలక విషయం వెల్లడైంది. 2024లో భారత సైనిక వ్యయం పాకిస్థాన్ కంటే దాదాపు 9 రెట్లు ఎక్కువని తేలింది. 2023 కంటే భారత్ సైనిక వ్యయం 1.6శాతం పెరిగి 86.1 బిలియన్ డాలర్లకు చేరుకోగా, పాకిస్థాన్ 10.2 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడైంది.

**సిప్రి నివేదిక ప్రకారం**

సైనిక అవసరాల కోసం ప్రపంచంలోనే అత్యధికంగా ఖర్చు చేసిన దేశాల జాబితాలో భారత్ ఐదో స్థానంలో ఉంది. ప్రపంచంలో ఎక్కువ సైనిక వ్యయం చేస్తున్న దేశాల్లో భారత్ ఐదో స్థానంలో ఉంది. అమెరికా ప్రథమ స్థానంలో ఉండగా, వరుసగా చైనా, రష్యా, జర్మనీ రెండు, మూడు, నాలుగో ప్లేస్?లో నిలిచాయి. ప్రపంచదేశాల సైనిక వ్యయం 1,635 బిలియన్ డాలర్లు కాగా, ఈ ఐదు దేశాలే అందులో 60శాతం ఖర్చు చేస్తున్నాయి.

**పెరిగిన డ్రాగన్ సైనిక వ్యయం**

చైనా సైనిక వ్యయం 7 శాతం పెరిగి 314 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఆసియా దేశాల మొత్తం సైనిక వ్యయంలో చైనానే 50శాతం వాటా కలిగి ఉంది. సైనిక ఆధునీకరణ, సైబర్ వార్?ఫేర్ సామర్థ్యాలు, అణ్వాయుధాల విస్తరణ కోసం డ్రాగన్ భారీగా ఖర్చు చేస్తోంది.

**పెరిగిన ఉక్రెయిన్ సైనిక వ్యయం**

యూరప్?లో (రష్యాతో సహా) సైనిక వ్యయం 17 శాతం పెరిగి 693 బిలియన్లకు చేరుకుంది. ఉక్రెయిన్–రష్యా యుద్ధం వల్ల యూరప్ అంతటా సైనిక వ్యయం పెరుగుతూనే ఉంది. ఉక్రెయిన్ సైనిక వ్యయం 2.9 శాతం పెరిగి 64.7 బిలియన్ డాలర్లకు చేరుకుంది. దేశ జీడీపీలో ఇది 34 శాతం.

**రష్యా సైనిక వ్యయం ఎంతంటే?**

2024లో రష్యా సైనిక వ్యయం 149 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది రష్యా జీడీపీలో 7.1 శాతం. 2023తో పోలిస్తే 2024లో రష్యా సైనిక వ్యయం 38 శాతం పెరిగింది. 2015లో కంటే డబుల్ అయ్యింది.

"రష్యా మరోసారి తన సైనిక వ్యయాన్ని గణనీయంగా పెంచింది. ఉక్రెయిన్?తో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. ఉక్రెయిన్ ప్రస్తుతం తన పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని సైన్యం కోసం కేటాయిస్తోంది. ఇంత ఆర్థిక కష్టాల్లో ఉన్నప్పటికీ ఉక్రెయిన్ తన సైనిక వ్యయాన్ని పెంచుతూనే ఉండటం సవాలుగా ఉంది." అని సిప్రీ పరిశోధకుడు యెగో లోప్స్?డా సిల్వా తెలిపారు.

**భారీగా సైనిక వ్యయాన్ని పెంచిన జర్మనీ**

జర్మనీ సైనిక వ్యయం 28 శాతం పెరిగి 88.5 బిలియన డాలర్లుకు చేరుకుంది. మధ్య, పశ్చిమ ఐరోపాలో ఎక్కువ మొత్తంలో సైనిక వ్యయం చేసే దేశంగా నిలిచింది. ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఖర్చుదారుగా నిలిచింది. పోలాండ్ సైనిక వ్యయం 31 శాతం పెరిగి 38 బిలియన్లకు చేరుకుంది. ఇది ఆ దేశ జీడీపీలో 4.2 శాతమని సిప్రీ తెలిపింది.

# పాలకులు మారుతున్న పాలన తీరు మారడం లేదు

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలలి
సిపిఎం కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు
పాదయాత్ర, మహాధర్నా
వందలాది మంది కార్యకర్తల తో ప్రదర్శన ఆందోళన
ముఖ్యఅతిథిగా మాజీ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు,
మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు,
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ లు



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 28 :** పాలకులు ఎందరో మారిన పాలన తీరు మారడం లేదని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ శాసన మండలి సభ్యులు చెరుకుపల్లి సీతారాములు ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి జహంగీర్ లు విమర్శించారు.జిల్లాలో అనేక ప్రజా సమస్యలపై సమగ్రమైన ప్రణాళిక నేటికీ పెండింగ్ లోనే ఉన్నాయి అన్నారు.ప్రాధాన్యత క్రమంలో చేపట్టాల్సిన సమస్యలను ఏళ్ల తరబడి నాన్చుతున్న వైఖరి జిల్లాలో కొనసాగుతుందని ధ్వజమెత్తారు. జిల్లా ప్రజలను సాగునీటి సమస్య తీవ్రంగా వేధిస్తున్న పాలకులకు ఏమాత్రం చిత్తశుద్ధి లేకపోవడంతో బస్వాపురం రిజర్వాయర్ పనులు రెండు దశాబ్దాలు కావస్తున్న నేటికీ పూర్తి చేయలేకపోయారన్నారు. మూసి జల కాలుష్యంతో ప్రజల బ్రతుకులు ఆగమవుతున్న ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేకపోయారని సిపిఎం చేపట్టిన అనేక ప్రజా ఆందోళనల వల్ల మంజూరైన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు,గంధ మల్ల రిజర్వాయర్ పనులు నిర్ణీత గడువులోపు పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. నవాబుపేట రిజర్వాయర్ నుండి రావలసిన దేవాదుల నీటికి మోక్షం ఎప్పుడు వస్తుంది అని ప్రశ్నించారు. ప్రాంతానికి సాగునీరు అందించే బునాది గాని కాలువ,పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాలువల పనులు ఎప్పుడు పూర్తి చేస్తారో పాలకుల దగ్గర సమాధానం లేదన్నారు.2006లో ప్రారంభమైన బునాది గాని కాలువ నేటికీ పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించే చిత్తశుద్ధి పాలకులకు లేకుండా పోయిందన్నారు .కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో కొనసాగుతున్న ఎయిమ్స్ పనులు ఇంకా పెండింగ్ లోనే ఉండి ,ఈ ప్రాంత ప్రజలకు పూర్తయి వైద్యం అందించలేని పరిస్థితిలో ఉన్నాయన్నారు. జిల్లా కేంద్ర ఆస్పత్రి అధ్వాన స్థితిలో ఉండడంతో ప్రభుత్వ వైద్యాన్ని పేదలకు అందుబాటులోకి తేవడంలో గత నేటి పాలకుల చేతగానితనం కనిపిస్తుందన్నారు. జిల్లా కేంద్రంలో కనీసం డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయలేని అసమర్థ ప్రజా ప్రతినిధులను గెలిపించడం ప్రజలు చేసుకున్న పాపం అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో కేంద్ర బిజెపి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ఏటాకోటి ఉద్యోగాలు ఇస్తానన్న బిజెపి నినాదం అభాసు పాలయిందని నిరుద్యోగ భృతి కనీస మద్దతు ధర ధరలు తగ్గింపు దారిద్ర నిర్మూలన లాంటి కేంద్ర బీజేపీ మాటలు నీటి మూటలుగా మిగిలిపోయాయి అన్నారు పైగా దేశాన్ని అప్పుల మోడీ గారు అప్పుల అప్పారావు అవతారం ఎత్తడని ఎద్దేవా చేశారు మరోపక్క ప్రజల అసంతృప్తిని పక్కదారి పట్టించేందుకు మత రాజకీయాలకు ఆద్యం పోస్తున్నారని ఇచ్చిన హామీలను అమలు చేయలేని బిజెపి పాలనకు చెమర గీతం పాడుకుంటే దేశం అధోగతి పాలవుతుందని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన మాటలు కోటలు దాటుతున్న కాళ్ళు తంగేళ్లు దాటడం లేదని విమర్శించారు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే గత పాలకులకు పట్టిన గతి పట్టక మానదని హెచ్చరించారు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను రాజకీయాలకతీతంగా ఎంపిక చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పథకంగా మార్చొద్దని జిల్లాలో ఆ రకంగా వ్యవహరిస్తే సహించేది లేదని ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కు 24 సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్ష వర్గంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ వ్యవహరించగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, మండల, పట్టణ కార్యదర్శులు, వివిధ ప్రజాసంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, సీనియర్ నాయకులు,వివిధ మండలాల సిపిఎం నాయకులు,పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్వీఎం మెడికల్ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**తెలంగాణ సేన న్యూస్ :** సమాజంలో అత్యంత ఆధరణ కలిగిన వైద్య విద్యకు మంచి భవిష్యత్తు ఉండగా, ప్రపంచంలో మరణం లేనిది విద్యా, వైద్యం మాత్రమేనని కేఎన్ఆర్ యుహెచ్ఎస్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నందకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా ములుగు మండలం లక్ష్మక్క పల్లి ఆర్వీఎం మెడికల్ కళాశాలలో చైర్మన్ డాక్టర్ యాకయ్య అధ్యక్షతన జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ నంద కుమార్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో గ్రామీణ పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం లక్ష్యంగా దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా రోగుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చక్కటి సేవలందిస్తే సమాజంలో గౌరవం గుర్తింపు దక్కుతుందని పేర్కొన్నారు. ఉన్నత లక్ష్యంతో పనిచేస్తున్న ఆర్వీఎం ట్రస్టు నయా పైసా ఆశించకుండా ప్రజా వైద్యశాలగా గుర్తింపు తెచ్చుకుంటూ కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నట్లు ప్రశంసించారు. అయితే వైద్య విద్య గ్రాడ్యుయేషన్ తో ముగియదని స్పష్టం చేస్తూ నూతన సాంకేతికతను అందిపుచ్చుకుంటూ పరిశోధన, ఉత్తమ పద్ధతి, పురోగతితో జ్ఞానం, నైపుణ్యత పెంచుకోవడానికి దోహదపడుతుందని అన్నారు. నిరంతరం వినూత్న విధానాలు, వ్యూహాలను అన్వేషిస్తూ సవాళ్లను అధిగమించడంపై దృష్టి పెట్టాలని, తద్వారా చక్కటి ఫలితాన్ని సాధిస్తారని తెలిపారు. నిరంతర విద్యార్థిగా గ్రాడ్యుయేట్ వైద్యులు భావిస్తూ ఆరోగ్య నిపుణుల సలహాలు స్వీకరించాలని ఆకాంక్షించారు. సాంప్రదాయ పద్ధతులు, ఆధునిక అభ్యసన విధానాలపై వైద్య విద్య ఆధారపడి ఉండగా, మెరికల్లాంటి శిక్షకులు, చక్కటి వసతులు, బోధన, నైపుణ్యత కలిగిన ఆర్వీఎం మెడికల్ కళాశాల అగ్రశ్రేణి వైద్యులుగా తీర్చిదిద్దుతున్న ఘనత దక్కించుకుంటున్నట్లు చెప్పారు. కాగా వైద్య విద్యార్థులు సురక్షిత, నియంత్రిత వాతావరణంలో క్లినికల్ నైపుణ్యత సాధించాలని ఆకాంక్షించారు. వైద్య విద్య, నాణ్యత, సామర్థ్య ఆధారిత విధానంపై ఆర్వీఎం దృష్టి సారించి ఆనతి కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నట్లు తెలిపారు. వైద్య విద్య ప్రమాణాలు, బోధన పద్ధతులు, నిష్ణాతులైన నిపుణులతో కూడిన మెడికల్ కళాశాలలు నెలకొన్న పోటీ తత్వంలో దూసుకెళ్తాయని, తల్లిదండ్రులు వాటిని గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు. అయితే తమ పిల్లలు డాక్టర్లు కావాలో...? మంచి డాక్టర్లుగా గుర్తింపు పొందాలో...? తల్లిదండ్రులు ఎంచుకోవాలని కోరారు. సమాజ భవిష్యత్తును నిర్దేశిస్తున్న వైద్య విద్యతో ఆరోగ్యకర వాతావరణ నెలకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు మేనేజింగ్ డైరెక్టర్, మాజీ ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి, సీఈఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటా

అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా
టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలి...
మాయిచ్చర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే
కొనుగోలు చేయాలి.
ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు
వసతులను కల్పించాలి...
కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 28 :** ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటాం, కొనుగోలు కేంద్రాల నిర్వహకులను హెచ్చరించిన కలెక్టర్ హనుమంతరావు.సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాల తీరును పర్యవేక్షించేందుకు భువనగిరి మండలం నందనం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోళ్ల సెంటర్, వలిగొండ మండలంలోని సంగెం గ్రామం లోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అలాగే చౌటుప్పల్యు మండలం నక్కలగూడెం గ్రామంలో పిఏసిఎస్, పెద్దకొండూరు గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు.ముందుగా కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని పరిశీలిస్తూ ... రైతులతో మాట్లాడారు . వసతుల కల్పనపై రైతులను అడిగి తెలుసుకుంటూ, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలన్నారు. రైతులు అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా ముందస్తుగా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలన్నారు.తదనంతరం అధికారులతో మాట్లాడుతూ రైతుల తెచ్చిన ధాన్యాన్ని ప్రతిరోజు తేమ శాతాన్ని పరిశీలించి రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. రిజిస్టర్ లో రైతు పేరు ధాన్యం వివరాలు సెల్ నెంబరు తప్పనిసరిగా ఉండి తీరాలన్నారు.తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేస్తూ అదేరోజు రవాణా చేపట్టి మిల్లర్లకు తరలించాలన్నారు.కలెక్టర్ వెంట అధికారులు కొనుగోలు కేంద్రం నిర్వహణ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు జరిపిస్తే చర్యలు తీసుకుంటాం

చట్టరీత్యా నేరం వివాహాలకు హాజరయ్యే ప్రతి ఒక్కరూ శిక్షాఅర్హులే

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 28 :** బాల్య వివాహాలు జరిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు హెచ్చరించారు.ఏప్రిల్ 30 వ తేదీ న ,అక్షయ తృతీయ సందర్భంగా సామూహిక వివాహాలు జరిపే సాంప్రదాయం ఉన్నందున, బాల్యవివాహాలు చట్ట రీత్యా నేరమని పెళ్లిళ్ల సీజన్ ఉన్న కారణంగా ,జిల్లా ప్రజలు సహకరించాలని కోరారు .గ్రామాలలో 18 సంవత్సరాలలోపు బాలికలకు, 21 సంవత్సరంలో లోపు బాలురకు వివాహలు జరిపిస్తే ఇట్టి విషయాన్ని చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ 1098 నెంబర్ కి కాల్ చేసి తెలియ జేయవలసింది గా తెలిపారు. ముఖ్యంగా బాల్య వివాహాలకు పురోహితులు .మత పెద్దలు. టెంట్ హౌస్ ఫంక్షన్ హాల్స్ ఈ విషయంలో జాగ్రత్త వహించి బాల్యవివాహాలు సమాచారాన్ని 1098 కి తెలియజేయాలన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 సెక్షన్ 11 ప్రకారం బాల్యవివాహాలు జరుపు తల్లిదండ్రులు, వివాహాలకు హాజరయ్యే ప్రతి ఒక్కరు శిక్షార్హులన్నారు. ఈ చట్టం ప్రకారం ఒక సంవత్సరం జైలు శిక్ష తో రెండు లక్షల జరిమానా విధించబడుతుందన్నారు.జిల్లా ను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి మీ వంతు సహకారాన్ని అందించగలరని కోరారు.

# చందుపట్ల, వీరవెల్లి, ముస్త్యాలపల్లి గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం




**భువనగిరి, తెలంగాణ సేన న్యూస్ :** భువనగిరి మండలంలోని చందుపట్ల, వీరవెల్లి, ముస్త్యాలపల్లి గ్రామాల్లో ఏఐసీసీ, పీసీసీ, డిసిసి పిలుపు మేరకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బొజ్జ సంధ్యా రెడ్డి గార్ల ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం భువనగిరి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు కలలుగన్న భారత దేశం కోసం వారు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని, రాజ్యాంగం పరిరక్షణకు, మహాత్మా గాంధీ చూపిన అహింస, శాంతి, సత్యము మార్గంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగ మార్గంలో అందుకు సాగాలని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చే కుట్ర బిజెపి ప్రభుత్వం చేస్తుందని ఎట్టి పరిస్థితిలో వారిని గద్దె దింపి రాజ్యాంగ విలువలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు చుక్క స్వామి, మండల ప్రధాన కార్యదర్శి కోట మహేందర్, %చీూఖ×% జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు, మండల సీనియర్ నాయకులు బింగి భిక్షపతి, తంగళ్లపల్లి శ్రీనివాస చారి, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు కంచి మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల వెంకటేష్, రేగు శ్రీశైలం, వడ్డే మహేందర్, చిన్నం వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పసునాది ఎలేందర్, జమ్ముల కుమార్, చిదరకంటి నవీన్, తోటకూర పరమేష్, చాట్ల నవీన్, శేఖర్ రెడ్డి, నల్ల భాను తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్గఢ్ పోలీసుల కస్టడీలో ఉన్న ఆదివాసుల్ని వెంటనే విడుదల చేయాలి

పౌర హక్కుల సంఘం

**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** ఈనెల ఏప్రిల్ 22న ఆపరేషన్ కగార్ పేరుతో బీజాపూర్ జిల్లా అడవిలో ఉన్న గ్రామాల ఆదివాసుల్ని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసినారని పౌరహక్కుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు గడ్డం లక్ష్మణ్, నారాయణ ఓ ప్రకటనలో తెలిపారు.నిర్బంధం చేసినటువంటి వారిని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఏప్రిల్ 22న రాత్రి కిష్టాపురం, తాళ్ల గూడెం,పూజారి కాంకేర్ కర్రిగుట్ట చుట్టూ ఉన్న గ్రామాల్లో ఆదివాసులను పోలీసులు అదుపులోకి తీసుకుని మూడు రోజులవుతున్న వాళ్ళు ఎక్కడున్నారో తెలియక కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయనీ , వారిని ఇప్పటి వరకు ఐదు రోజులైనా విడుదల చేయలేదని, కోర్ట్ లో కూడా హాజరు పరచలేదు.వారిని ఎన్కౌంటర్ పేరుతో చంపే ప్రమాదం ఉంది అని తెలిపారు. వాళ్ళని వెంటనే విడుదల చేయాలని లేదా కేసులు ఉంటే కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే గత పదిహేనునెలల కాలంలో యాభైరెండు ఎన్కౌంటర్లలో ఐదువందల మందిని ఆపరేషన్ కగార్ ఎన్కౌంటర్లతో హత్య చేసింది.ఈ నేపథ్యంలో అరెస్ట్ చేసిన ఆదివాసీలను వెంటనే విడుదల చేయాలని,ఇప్పటికైనా ప్రభుత్వమే హింసాపాలన ను వదిలి వెంటనే,ఆపరేషన్ కగార్ నిలిపివేసి ,శాంతి చర్చలకు సిద్ధమన్న మావోయిస్ట్ పార్టీతో చర్చలు జరపాలని ,అదుపులో ఉన్న ఆదివాసీలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఆపరేషన్ కగార్ నిలిపివేసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి :జస్టిస్ చంద్రకుమార్



**ఉస్మానియా యూనివర్సిటీ, తెలంగాణ సేన న్యూస్ :** ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నాడు ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఆపరేషన్ కగార్ నిలిపివేసి సిపిఐ (మావోయిస్టు) పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సమావేశం ఓయూ విద్యార్థి పి.ప్రశాంత్ అధ్యక్షతన జరగగా...శాంతి చర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ( బీజేపీ), రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలు జరపకుండ ఆదివాసీలపై దమనకాండకు పాల్పడుతున్నారని ఇది సమంజసం కాదని అన్నారు.విద్యార్థులు విద్యార్థి సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ... ఆదివాసీలను నిర్వాసితులు చేస్తూ ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పేందుకు మోడి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అందులో భాగంగానే ఆపరేషన్ కగార్ యుద్ధంను కొనసాగిస్తోందని అన్నారు.షెడ్యూల్ ఐదు ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులను కాలరాస్తూ పెసా,1/70 చట్టాలను తుంగలో తొక్కుతున్నారు.ఆదివాసీల రాజ్యాంగ హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. శాంతి చర్చల కమిటీ ఉపాధ్యక్షులు జంపన్న మాట్లాడుతూ ఆదివాసుల సంక్షేమం దృష్ట్యా ఇరుపక్షాలు శాంతిని పాటించాలని కోరారు.ఈ సమావేశంలో ప్రోగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు ఆవుల నాగరాజు, కోట ఆనందరావు,ఎఐఎస్ఎఫ్ నాయకులు ఉదయ్,డిఎస్ఎ రాష్ట్ర కో- కన్వీనర్ గణేష్, పిడిఎస్ యు ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు ఆసిఫ్,పిడిఎస్ యు (విజృంభణ) కార్యదర్శి అల్లూరి విజయ్,ఆల్ ఇండియా బిసి విద్యార్థి సంఘం నాయకులు గణేష్,రాము గౌడ్, కరణ్ లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థులు శ్రీధర్ యాదవ్, సృజన్, రాజశేఖర్,పవన్,రాకేశ్,జైభీమ్ రిసెర్చ్ స్కాలర్ సునీల్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# ఐజ గురుకుల పాఠశాల కోసం మరోసారి కదలిన ఐజ అఖిలపక్షం



**జోగులాంబ తెలంగాణ సేన న్యూస్ :** ఐజ మండల కేంద్రంలో ఈరోజు ఉదయం ఐజ అఖిలపక్ష కమిటీ తరఫున గత కొన్ని సంవత్సరాల క్రితం గురుకుల విద్యాలయం ఐజ మండల కేంద్రానికి మంజూరి అయింది. దాన్ని ప్రభుత్వ హైస్కూల్లో నిర్వహించారు. కానీ ఇక్కడ సరైన వసతులు లేదని నేపథంతో ఇక్కడి నుండి ఎర్రబెల్లి చౌరస్తాలో మార్చారు. అక్కడ కూడా అరకొర వసతులతో ప్రైవేట్ బిల్డింగ్లో చాలీచాలని స్థలంలో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు ఐజలో పెద్ద బిల్డింగ్ గురుకుల విద్యాలయం కోసం ఇస్తామని కలెక్టర్ గారు వద్ద గురుకుల అధికారుల వద్ద మీ వద్ద ప్రతిపాదించిన విషయం తమరికి తెలిసిందే. ఈ విషయమై ఎస్వీఎం బిల్డింగ్ యజమానితో, ఇటు అధికారులతో అటు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ఎంపీ గారైన మల్లు రవి గారితో కాంగ్రెస్ పార్టీ తరపున ఇంచార్జి గౌరవనీయులు సంపత్ కుమార్ గారు, ఎమ్మెల్యే విజయుడు గారు, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి గారితో, స్థానిక ప్రజాప్రతినిధులు గురుకుల విద్యాలయాన్ని ఐజకు మార్చమని ప్రతిపాదించారు. కావున ఈ రకమైన చర్యలను వేగవంతం చేయడానికి మీరు బాధ్యతతో ఇక్కడి ప్రజల కోరికను మన్నించి ఈ విద్యా సంవత్సరంలోగా ఐజకు రప్పించుటకు చర్యలు చేపడతారని ఆశిస్తున్నాం.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు చాకలి ఆంజనేయులు, నాగరదొడ్డి వెంకట రాములు, పీజీకే వెంకటేశ్వరరావు, దండోరా ఆంజనేయులు, ఎస్పి హనుమంతు, మెడికల్ తిరుమల్ రెడ్డి, సుధాకర్ గౌడ్, గోపాలకృష్ణ, లక్ష్మణ గౌడ్, బలిగెర యేసురాజు, తూముకుంట కిష్టన్న, విజయ్, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పట్టణంలో యువకుడు దారుణ హత్య



**కరీంనగర్ తెలంగాణ సేన న్యూస్ :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో యువకుడిని దారుణంగా హత్య చేశారు. సోమవారం పెద్దపల్లి మండలం అప్పన్న పేటకు చెందిన పోలం కుమార్ అనే యువకుడిని దొంగతురితికి చెందిన సంతోష్ అనే యువకుడు కత్తితో గొంతు కోసి దారుణంగా హతమార్చాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకొని హత్యకు గల కారణాలపై వివరాలు సేకరిస్తున్నారు.

# వేములవాడ రాజన్న గుడిలో భక్తుల సందడి



**కరీంనగర్ తెలంగాణ సేన న్యూస్ :** సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి సోమవారం స్వామివారికి ఇష్టమైన రోజు కావడంతో వేసవికాలం సెలవులు కావడంతో ఆలయాలతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ముందుగా ధర్మ గుండంలో స్నానాలు ఆచరించి స్వామి గారికి ఇష్టమైన కోడెమొక్కులతో పాటు ఇతర మొక్కలు చెల్లించుకునే సేవలో తరించారు భక్తులు,

# పోలీసు"ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కార్యక్రమానికి 110 ఫిర్యాదులు

విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం
ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి అధికారులను ఆదేశించిన ఎస్పీ
జిల్లా ఎస్పీ.అధిరాజ్ సింగ్ రాణా ఐపిఎస్

**తెలంగాణ సేన న్యూస్ :** బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 28-04-2025) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపిఎస్ ఫిర్యాదిదారుల నుంచి 110 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని,ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని,నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా పిజిఆర్ఎస్ ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ తెలిపారు.

# మొదటిసారిగా ఐఏఎస్ అధికారి యాదగిరిగుట్ట ఈవోగా నియామకం

కార్యనిర్వాహణాధికారి ఎస్ వెంకట్రావు



జిల్లా పరిధిలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఇ ఓ గా ఎస్. వెంకట్రావు ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.గతంలో ఆయన ఉమ్మడి జిల్లాలో నల్గొండ జాయింట్ కలెక్టర్ గా,యాదాద్రి భువనగిరి జిల్లా డిఆర్ డి ఏ పీడీగా ,సూర్యాపేట జిల్లా కలెక్టర్ గా అందరికీ సుపరిచితులే.



భువనగిరి మండలం నందనం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోళ్లు సెంటర్ ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



చౌటుప్పల్ మండలం పెద్దకొండూరు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ హనుమంతరావు

# మీ గోడ బంగారం కానూ









ఇల్లు బాగుందా అని ఎవరన్నా అడిగితే బాగాలేకేం బంగారంలా ఉంది అంటుంటాం. బాగున్నదేన్నైనా బంగారంతో పోల్చడం మనకు అలవాటు. మరి ఆ సింగారాన్ని స్వీట్‌హోమ్‌కి జోడీ చేస్తే మరింత సొబగుగా ఉంటుంది అనుకున్నారేమో డిజైనర్లు వాల్ పేపర్లను పసిడి వర్ణాల్లో తీర్చిదిద్దుతున్నారు. ఇంటీరియర్ ఏదైనా ఇట్టే సెట్ అయిపోతూ వావ్ అనిపించే లుక్ తేవడం ఈ వన్నెకే సాధ్యం మరి! ఎండదీ వెన్నెలదీ బంగారు వన్నే ఓ మసక వేళ. మబ్బులదీ, కెరటాలదీ కూడా ఒకానొక సంధ్యన పసిడి ప్రియరాగమే. గుండెల్లో గుడి కట్టిన వాళ్ల మనసుకంటే బంగారం మరోటి కనిపించదు చాలాసార్లు. అలాంటి వాళ్లతో కలిసుండే ముచ్చటైన పొదరింట్లో బంగారం రంగారుతుంటే ఎంత అందంగా ఉంటుంది. తొలిమలి సంధ్యలన్నీ మనవే అనిపిస్తాయి! కంటికీ మనసుకూ 'సిరి'సంగా ఉంటుంది కదా?! అందుకే ఇంటీరియర్‌లో ఇప్పుడు స్వర్ణవర్ణపు సందడి పెరిగింది. గోల్డెన్ యాక్సెంట్ వాల్ పేపర్లు ఇంటీరియర్‌లో నయా ట్రెండ్ అయ్యాయి.

### రిచ్ రిచ్

బంగారమే కాదు బంగారపు రంగు కూడా రిచ్ లుక్‌ని ఇస్తుంది. హెూటల్, రెస్టారెంట్లలోనూ ఆంబియన్స్ రిచ్‌గా కనిపించిందంటే అక్కడ పసిడి ఛాయలున్నట్టే. ఇక, ఇంటి విషయంలోనూ ఈ సూత్రం వర్తిస్తుంది. మనం ఏదైనా గదికి రిచ్‌లుక్ తీసుకురావాలనుకుంటే ఆ గది ఇంటీరియర్ అక్కడి వస్తువుల్లో బంగారు రంగు జొప్పిస్తే సరి! వాల్‌పేపర్లు ఇందుకు సరైన ఎంపిక. గోల్డెన్ షేడ్‌లో మెరిసే రకరకాల ఆకులు, తీగలు, చెట్ల ఆకృతులు ఉన్న చోటికి కొత్త ఆకర్షణను తీసుకొస్తాయి. రస్టిక్‌లుక్ కోసం వాడే ఇటుకలు, రాళ్లలాంటి వాల్ పేపర్లనూ బంగారు వన్నెల్లో రూపొందిస్తున్నారు. చమ్కీలా మెరిసే గోల్డెన్ కలర్ వాల్ పేపర్లతో పాటు, సాదా పసిడి రంగు మీద చిన్నచిన్న డిజైన్లు వచ్చేవీ ఉంటున్నాయి. ఇవి కాక, పున్నమి నాటి పసిడి వెన్నెల కాంతులను ఆవిష్కరించేవీ ఈ రకంలో దొరుకుతున్నాయి. హాలు, బెడ్‌రూం, లివింగ్ రూం ఇలా మనకు నచ్చిన చోట వీటిని అతికించుకోవచ్చు. పసిడి వన్నెలు చిమ్మే వీటిని చూసిన ఎవరైనా మీ గోడ బంగారం కానూ అనాల్సిందే ఇక!

# పౌరుల గోప్యతకు ముప్పు!

**కొత్త సైబర్ సెక్యూరిటీ నిబంధనలపై అభ్యంతరాలు**


**యూజర్ల డాటాపై ప్రభుత్వానికి అధికారాలు**

**రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకం: న్యాయ నిపుణులు**




కేంద్ర ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ల విభాగం(డీఓటీ) తీసుకురానున్న నూతన సైబర్ భద్రత నిబంధనల పట్ల అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నిబంధనలు వినియోగదారుల డాటాపై ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో అధికారాలు కల్పిస్తున్నాయని, వ్యక్తిగత గోప్యతకు ఇది భంగకరమని, రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకమని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సైబర్ భద్రతను పటిష్ఠం చేసేందుకు రూపొందించిన సైబర్ సెక్యూరిటీ రూల్స్ ముసాయిదాను ఆగస్టు 28న డీఓటీ ప్రకటించింది. 30 రోజుల గడువు ఇచ్చి అభిప్రాయాలు సేకరించింది. టెలికం సంస్థలు, న్యాయ నిపుణులు ఈ నిబంధనలపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్టు తెలుస్తున్నది. సైబర్ భద్రత కోసం ప్రభుత్వం టెలికం సంస్థల నుంచి వినియోగదారుల సమాచారాన్ని సేకరించేలా కొత్త నిబంధనలు అధికారం కల్పిస్తున్నాయి. ఇప్పుడు జాతీయ భద్రతకు సంబంధించిన విషయాల్లో మాత్రమే ఇలా డాటాను పొందేందుకు ప్రభుత్వానికి చట్టాలు వీలు కల్పిస్తున్నాయని ఇండస్‌లా సంస్థ భాగస్వామి శ్రేయ సూరి చెప్పారు. కొత్త నిబంధనలు మాత్రం వ్యక్తిగత డాటాను పూర్తిస్థాయిలో పొందే అధికారం ప్రభుత్వానికి కల్పిస్తున్నాయని, ఇది డిజిటల్ పర్సనల్ డాటా ప్రొటెక్షన్ యాక్ట్(డీపీడీపీ చట్టం)తో పాటు రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకమని ఆమె అభిప్రాయపడ్డారు.

# గురి మిస్సవొద్దు గురూ!



అది ఓ పూర్వ విద్యార్థుల సమావేశం. కాలేజి వదిలిన ఇరవై ఏళ్లకు వాళ్లందరూ ఒకచోటుకు చేరుకోగలిగారు. వాట్సాప్ గ్రూపుల్లోనో, ఒకే ఊళ్లో ఉండటం వల్లనో కొందరు తరచూ కలుసుకుంటున్నా%ఔ% అందరూ కలిసి కబుర్లు కలబోసుకున్న సందర్భం అదే! నువ్వేం చేస్తున్నావంటే.. నువ్వేం చేస్తున్నావనే పలకరింపులతో సమావేశం మొదలైంది. ఆశ్చర్యం! అప్పట్లో చాలా ప్రతిభావంతులైన కొంతమంది కెరీర్లో వెనకబడి, ఉద్యోగాలకు ఇబ్బందిపడటం కనిపించింది. అరకొరగా స్థిరపడతారనుకున్న మరికొందరు అద్భుతంగా రాణిస్తున్నారు. దీనికి విధి, పరిస్థితులు, దురదృష్టం లాంటి కారణాలు చెప్పుకోవచ్చు. కానీ, కొన్ని విషయాల్లో మన అలసత్వం, చిన్నవే కదా అనుకునే బలహీనతలే జీవితాన్ని శాసిస్తాయి. వాటిని కూడా మనం సరిచేసుకోవచ్చు. కానీ, మన పనితీరును, జీవితాన్ని మెరుగుపరుస్తాయనే భ్రమలో కొన్ని తప్పులు చేస్తుంటాం. అవి తప్పు కాదన్న విషయమే గ్రహించం కాబట్టి%ఔ% సరిదిద్దుకునే ప్రయత్నమే జరగదు. అలాంటి కొన్ని అంశాల గురించి మాట్లాడుకునే ప్రయత్నమిది. చెట్టు మీద పక్షి కన్నును మాత్రమే చూసి బాణం గురిపెట్టిన అర్జునుడికి ఆ రోజున ఏ పరధ్యానాలూ లేకపోవచ్చు. కానీ, కాలం మారింది. అరచేతిలో వైకుంఠంలా తోచే మొబైల్ ఫోన్ దగ్గర నుంచీ నట్టింట తాండవమాడే ఓటీటీ వరకూ అన్నీ మన దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేసేవే. మరోవైపు లక్ష్యాల తీరు కూడా మారిపోయింది. ఒక ప్రభుత్వ ఉద్యోగమో, ఓ సొంత ఇల్లో మాత్రమే ఇప్పటి గురికి సరిపోవడం లేదు. ఖండాలు దాటి వెళ్లాలి, గజాల కొలతల్ని మించిన భవనాలు కొనాలి, అంతులేని ఎత్తులకు ఎదగాలి. అందుకోసం మరింతగా ప్రయత్నించాలి. కాలాన్నీ, డబ్బునూ, ప్రతిభనూ మరింత జాగ్రత్తగా వినియోగించుకోవాలి. ఆ నేపథ్యంలో మరికొన్ని జాగ్రత్తలు తీసుకుంటే కెరీరే కాదు జీవితమే పరిపూర్ణంగా మారుతుంది.

### మల్టి టాస్కింగ్- ఒకేసారి ఎక్కువ తప్పులు

ఉన్న సమయం తక్కువ. సాధించాల్సింది కొండంత. అందుకే అందరూ మల్టి టాస్కింగ్ మీద దృష్టి పెడుతున్నారు. కోడింగ్ చేస్తూనే ఆఫీస్ కాల్, ప్రాజెక్ట్ గురించి సమాచారం వెతుకుతూనే మెయిల్, వంట చేసుకుంటూనే జూమ్ మీటింగ్. ప్రతీ రంగంలోనూ ఈ మల్టి టాస్కింగ్ కనిపిస్తున్నది. స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ పరిశోధన మల్టి టాస్కింగ్ మరింత ఒత్తిడికి దారి తీస్తుందని తేల్చింది. మల్టి టాస్కింగ్ చేస్తున్నప్పుడు అభ్యర్థుల హృదయ స్పందన పెరిగిపోవడాన్ని పరిశోధకులు గమనించారు. అంతేకాదు! ఏకాగ్రతతో చేయాల్సిన పనిని మరో పనితో జోడించినప్పుడు ఏ సమాచారం విలువైంది, ఏ విషయంలో చర్యలు తీసుకోవాలి లాంటి కీలకమైన అంశాలలో పొరపాట్లు చేస్తామట. మన స్వల్పకాలిక జ్ఞాపక శక్తి (%హాష్ట్రశీశీ్ వతీఎ ఎవఎశీతీఎ%) మీద తీవ్రమైన ప్రభావం చూపడమే ఇందుకు కారణం. ఉదాహరణకు ఆఫీస్ కాల్ వింటూ పనిచేసుకుంటున్నామని మనం అనుకుంటాం. కానీ, ఆ కాల్‌లో అతిముఖ్యమైన విషయం మన చేజారిపోయి, అల్పమైన సందర్భమేమో గుర్తుండిపోతుంది. ఇదే విశ్వవిద్యాలయంలో జరిగిన మరో పరిశోధన, మల్టి టాస్కింగ్ వల్ల పొరపాట్లు కూడా ఎక్కువ అవుతాయని తేల్చింది. ఇలాంటి ఎన్నో కారణాలు వల్ల%ఔ% మల్టి టాస్కింగ్ చేసేటప్పుడు మన ఉత్పాదకత కనీసం 20 శాతం తగ్గిపోతుందని ఓ అంచనా. దురదృష్టం ఏమిటంటే%ఔ% ఈ ప్రక్రియను సమర్థతకు ప్రతీకగా భావించడం. ఆ దృక్పథం సైతం ప్రతికూలమైన ఫలితాలను ఇస్తుందని చెబుతున్నారు.

### నూటికి నూరు శాతం!

ఏం చేసినా పరిపూర్ణంగా (%జూవతీటవష్%) చేయాలని చాలామందికి ఉంటుంది. వినడానికి బాగానే ఉంటుంది. అది ఓ గొప్ప లక్షణంగానూ అనిపిస్తుంది. ఇందులో నిజానిజాలు తెలుసుకోవాలని అనుకున్నారు హార్వర్డ్ బిజినెస్ స్కూల్ పరిశోధకులు. దీనికోసం ఉద్యోగాలకు సంబంధించిన ఓ 95 పరిశోధనల సారాన్ని గమనించారు. వీటన్నిటిలో వ్యక్తమైన అభిప్రాయం ఒక్కటే! ప్రతిదీ పరిపూర్ణంగా చేయాలనుకునే తత్వం, ఉద్యోగానికీ విజయాలకూ అడ్డంకిగా నిలుస్తున్నది. పైకి చూసేందుకు పరిపూర్ణవాదులు అవసరానికి మించి శ్రద్ధ కనబరుస్తున్నట్టుగా, ఎక్కువగా గంటలు పనిచేస్తున్నట్టుగా కనిపిస్తుంది. కానీ, దీర్ఘకాలంలో అది ఒత్తిడి, కుంగుబాటు లాంటి పరిస్థితులకు దారితీస్తున్నది. పని ఒక వ్యసనంగా మారిపోవడం, దానివల్ల ఒంటరితనం, అనుకున్నది నూరు శాతం సాధించలేనప్పుడు నిరాశ%ఔ% లాంటి సవాలక్ష సమస్యలు కనిపించాయి. అన్ని విషయాల్లోనూ పరిపూర్ణంగా ఉండాలనుకునే తత్వం ఓ వ్యక్తి చుట్టూ కనిపించని గోడను కట్టేస్తుంది. తినే ఆహారం దగ్గర నుంచీ తన చుట్టూ ఉన్న బంధాల వరకూ ప్రతిదీ పర్‌ఫెక్ట్‌గా ఉండాలనుకునే ప్రయత్నం నిరంతరం యుద్ధానికి దారితీస్తుంది. మరి దీన్ని నియంత్రించడం ఎలా? తేలికే! ఎక్కడ ఆగాలో స్పష్టత ఏర్పరుచుకోవడం, తప్పులు సహజమని మనకు మనం ఒప్పుకోవడం, సమస్యను ఎవరో ఒకరితో పంచుకోవడం%ఔ% ఇవేవీ కుదరకపోతే థెరపిస్టును కలవడం తప్పకుండా ఫలితాన్ని ఇస్తాయి.

### తెర చాటున

ఏదో ఊసుపోక పని మధ్యలో మొబైల్ చూస్తాం. ఓసారి అలా స్క్రీన్ కదుపుతామా%ఔ% ప్రతి 30 సెకన్లకీ ఓ కొత్త వీడియో కనిపిస్తుంది. ఏదో ఓ వైరల్ వార్త పలకరిస్తుంది. చూస్తుండగానే 30 సెకన్లు కాస్తా 30 నిమిషాలుగా మారిపోతాయి. ఉపశమనం రాదు సరికదా%ఔ% అలసట కూడా తీరదు. 77 శాతం మంది ఉద్యోగులు పని సమయంలో సోషల్ మీడియాలో మునిగిపోతున్నారని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. హార్వర్డ్ బిజినెస్ రివ్యూ ఓ ఆరున్నర వేల మంది ఉద్యోగుల మీద సోషల్ మీడియా ప్రభావాన్ని అంచనా వేసింది. 'ఊరికే ఓ వీడియో చూడండి. ఆ తర్వాత పని చేస్తారా లేకపోతే అలాంటి వీడియోనే చూస్తారా!' అనే సందర్భాన్ని సృష్టించినప్పుడు వరుస వీడియోలకే ఓటు పడటాన్ని గమనించింది. మన దేశానికే చెందిన %చీ×వీనూాచీూ% సంస్థ చేసిన మరో పరిశోధనలో%ఔ% ఒకసారి సోషల్ మీడియాలో తలదూర్చి తీస్తే, మళ్లీ పని మీద పూర్తి ఏకాగ్రత కలగడానికి ఏకంగా 23 నిమిషాలు పడుతుందని తేలింది. సోషల్ మీడియా వల్ల పనితీరే కాదు%ఔ% మానసిక, శారీరక సమస్యలు కూడా వస్తాయన్న విషయం తెలిసిందే. ఆ నష్టాల జాబితా మొదలుపెడితే ఇక అంతే ఉండదు. అందుకే సోషల్ మీడియా వ్యసనం మనకు కూడా ఉందేమో అని సరిచూసుకోవాలి. చూడకుండా ఉండలేకపోవడం, నియంత్రణ లేకపోవడం, తగ్గించే ప్రయత్నం చేస్తే చిరాకు, ఎక్కువ సమయం గడపడం లేదంటూ అబద్ధాలు చెప్పాల్సి రావడం లాంటివన్నీ ఆ వ్యసనానికి లక్షణాలే. నోటిఫికేషన్స్ తీసేయడం, కొన్ని యాప్స్ డిలిట్ చేయడం, ఆఫీసులో సాధారణ ఫోన్ వాడటం%ఔ% లాంటి ఎన్నో చర్యల ద్వారా ఈ వ్యసనం మీద నియంత్రణ సాధించవచ్చు.

### ముక్కలుగా వ్యక్తిత్వం!

మనస్తత్వశాస్త్రంలో ఫ్రాగ్మెంటేషన్ అనే మాట ఉంది. నిర్ణయాలు తీసుకోలేకపోవడం, ఉద్వేగాలలో చిక్కుకోవడం. అయితే ఉద్రేకంగా లేదా నిస్సత్తువగా ఉండటం, మనసుకు నచ్చింది చేయాలని ఉన్నా తీవ్రమైన విముఖత, శరీరం మీద కూడా అభిమానం లేకపోవడం, ఎవరితోనూ సన్నిహితంగా ఉండలేకపోవడం, జీవితం పట్ల విరక్తి%ఔ% ఇలాంటి లక్షణాలు ఉండే స్వభావమిది. చిన్నతనంలో నిర్లక్ష్యం, హింస, కష్టాలు ఎదుర్కొన్నవారిలో ఈ తీరు ఎక్కువగా కనిపిస్తుంది. నిజానికి ఇది ఓ సమస్య అని కూడా ఎవరూ గుర్తించకపోవడమే అసలైన సవాలు. దాన్ని గుర్తించి అధిగమించే ప్రయత్నం చేసినప్పుడు తప్పకుండా సత్ఫలితాలు ఇస్తుంది. తన సమస్యను దగ్గరి వారితో పంచుకోవడం, అనుబంధాలను పెంచుకునే ప్రయత్నం చేయడం, ఏకాగ్రత పెరిగే అలవాట్లు చేసుకోవడం, ప్రకృతి మధ్య గడపడం, తనలో ఉన్న వైరుధ్యాలను అవసరమైతే నోట్ చేసుకుని విశ్లేషించుకోవడం%ఔ% లాంటి సవాలక్ష సూచనల ద్వారా దీన్ని సరిదిద్దుకోవచ్చు. ఇవేవీ పనిచేయకుంటే థెరపిస్టుల దగ్గరకు వెళ్లినా చాలా ఉపయోగం ఉంటుంది.

### వాయిదా!

చాలామంది అద్భుతంగా పనిచేస్తారు. ప్రతిభతో మెప్పిస్తారు. కానీ, గడువు పెడితే మాత్రం గడగడలాడిపోతారు. ఈ పని చేసి తీరాలి, ఇది నిబంధన ప్రకారం సాగాలి అన్న మాటలు వినిపించగానే వాటిని వాయిదా వేయడం మొదలుపెడతారు. చూసేవాళ్లకు అది బద్ధకంగా కనిపిస్తుంది. నిజానికి వాయిదా వేయడం అనేది జ్వరంలాగా ఓ లక్షణం మాత్రమే. వ్యక్తిత్వంలో ఉన్న భయాలకు అది చిహ్నం. వాటిని గుర్తించనంత వరకూ వైఫల్యాలను కప్పిపుచ్చుకోక తప్పదు. ఫలితం అప్పటికప్పుడు కనిపించాలనే అసహనం (%ూతీవంవత్ దీఋం%), పెంపకంతోపాటు పెరిగిన ఆత్మన్యూనత, తేలికైన ఎంపికనే కోరుకునే తీరు (%జూశ్రీఋంబతీవ జూతీఱఅఎఱజూశ్రీవ%), కుంగుబాటు, విజయం సాధిస్తానో లేదో అనే ఒత్తిడి (%జూవతీటశీతీఋఅఎవ ఖఅఞఅఎవౌ% లాంటి ఎన్నో కారణాలు ఇందుకు దారితీస్తాయి. వాయిదా వేయడానికి ఎప్పుడైతే కారణాలు వెతుక్కుంటున్నామో, వాయిదా వేస్తున్నామనే మాటను పడుతున్నామో%ఔ% అప్పుడే మనలో సమస్య ఉందని గుర్తించి తీరాలి. అనుకున్న పనిని వెంటనే చేసెయ్యడం, సమయ పాలన (టైం మేనేజ్‌మెంట్)కు సంబంధించిన %ూూజుజ% లాంటి చిట్కాలను పాటించడం, భయం మూలాలను తెలుసుకునే ప్రయత్నం చేయడం లాంటి చర్యలతో దీన్ని సరిదిద్దుకోవచ్చు.

### జీవితం మరీ అంత చిన్నది కాదు!

ఆయన ఒక్కసారి కూడా సెలవు పెట్టలేదు, తన పనేదో తనది, క్రమశిక్షణకు మారుపేరు. ఇలాంటి మాటలు పొగడ్తలుగా బాగుంటాయి. కానీ, సంస్థకు నష్టం వచ్చినప్పుడు? అందుకే జీవితం అంటే ఆఫీసు కుర్చీనో, ఉద్యోగమో మాత్రమే కాదు. ఓసారి తలెత్తి చుట్టూ ఏం జరుగుతున్నదో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఆఫీసులో ఎలాంటి మార్పులు వస్తున్నాయి, మార్కెట్లో ఎలాంటి నైపుణ్యాలకు విలువ పెరుగుతున్నది అన్న విషయం మీద ఎరుక ఉండాలి. ఇంట్లో పిల్లలు ఏం చేస్తున్నారు, వాళ్ల భవిష్యత్ అవసరాలు ఎలా ఉండబోతున్నాయి అనే ఆలోచనా ఉండాలి. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అంటే ఇంట్లో మొబైల్ చూసుకుంటూనో, నిద్రపోతూనో కాదు%ఔ% కలిసి కాలం గడపడం అని గుర్తించాలి. ఒక్కమాటలో చెప్పాలంటే మంచి పెయింటింగ్%ఔ% ఏదో ఒక చుక్కతోనో గీతతోనో పూర్తయ్యేది కాదు. జీవితం ఓ అందమైన దృశ్యంలా ఉండాలంటే ఇల్లు, ఆఫీసు, చెట్లు, కొండలూ%ఔ% అన్నీ ఉండాల్సిందే!

### ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నాం!

అసలే కదలని మెదలని సెడెంటరీ లైఫ్ స్టైల్. దానికి తోడు పోషకాలు లేని ఆహారం. ఆపై ఉద్యోగంలో ఒత్తిడి. ఆరంకెల జీతాన్ని, కారు మోడళ్లనీ గమనించుకుంటే సరిపోదు. నడివయసుకు చేరుకోక ముందే అకస్మాత్తుగా మాయం అవుతున్న నేస్తాలు చేస్తున్న హెచ్చరిక ఇదే! అందుకే కెరీర్‌లో ఎదుగుతూనే ఆరోగ్యాన్ని సంరక్షించుకునేందుకు అమెరికన్ హార్ట్ అసోసియేషన్ చేసిన %ూఱటవం ూఅఎజూశ్రీవ% 7 అనే సూచనను చాలామంది పాటిస్తున్నారు. వేలమంది ఆరోగ్యశైలిని వారిలోని కోట్లాది జన్యువులనూ పరిశీలించిన తర్వాత రూపొందించిన నివేదిక ఇది. ధూమపానం చేయకపోవడంబీ బరువును నియంత్రణలో ఉంచుకోవడంబీ కనీస వ్యాయామంబీ పౌష్టికాహారంబీ కొలెస్ట్రాల్, రక్తపోటు, మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవడం%ఔ% ఈ ఏడు సూత్రాల మీద పట్టు సాధిస్తే%ఔ% నిండైన జీవితం మన సొంతం అవుతుందనీ, పరిపూర్ణ ఆయుష్షు సాధ్యమవుతుందని గణాంకాలతో సహా నిరూపిస్తున్నదీ నివేదిక. ఇవే కాదు రిస్క్ తీసుకునేందుకు భయపడటం, దక్కినవాటి పట్ల కృతజ్ఞతగా లేకపోవడం, ఎవరి జీవితం వారిదే అనుకుంటూ ఇతరులకు సాయం చేసేందుకు వెనకాడటం%ఔ% లాంటి ఎన్నో విషయాలు చాలామందిని తమ ప్రతిభకు తగిన స్థాయిలో ఎదగనీయకుండా చేస్తున్నాయి. ఇలాంటి చిన్నచిన్న అడ్డంకులను దాటుకుంటే ప్రతీ జీవితమూ అద్భుతంగా మారిపోతుందనడంలో అనుమానం లేదు. కావాలంటే ఓసారి పాటించి చూడండి.

### లక్ష్యం ముఖ్యం

జాగ్రత్త ముఖ్యమే. లక్ష్యాన్ని నిర్ణయించుకునేటప్పుడూ, ప్రణాళికలు రూపొందించుకునేటప్పుడూ%ఔ% దారిలో ఉండే సమస్యలను దృష్టిలో ఉంచుకోవడమూ అవసరమే. అలాగని నిరంతరం అడ్డంకుల మీదే మనసును సారిస్తే%ఔ% తెలియకుండానే దాని వైపు ప్రవర్తిస్తాం. రోడ్డు మీద ప్రయాణించేవారికి ఇది అనుభవమే. దారి పక్కనే ఉన్న దిమ్మెను తప్పించాలి అని మనసులో నిశ్చయించుకుని%ఔ% నేరుగా వెళ్లి దాన్నే గుద్దుకుంటారు. అందుకే పైలట్లకు శిక్షణలో ఓ ముఖ్యమైన సూచన చేస్తూ ఉంటారు. %ఖీశిఒబం శీఅ్ష్రవ జూఫ్ష్రౌ చీశీ శీఅ్ష్రవ శీఎర్ఋఒశ్రీవం% అని. రన్‌వే మీదకు దిగేటప్పుడు, వేల అడుగుల ఎత్తున ఎగిరేటప్పుడు దారి మీద కాకుండా పక్కన ఉన్న ప్రమాదాల మీద దృష్టి పెడితే ఏకాగ్రతే కాదు, పట్టు కూడా తప్పుతుంది. అర్జునుడు పక్షి కన్నుకే గురిపెట్టిన కథ ఇందుకే చెప్పుకునేది!

### రాజకీయానికి బలయ్యేది మనమే!

ఓ కొత్త ఉద్యోగంలో చేరాం. మిగతావాళ్లకంటే భిన్నమని ఎలా నిరూపించుకోవాలి? జీతంలో, పదోన్నతిలో పై మెట్టుకు ఎలా చేరాలి? ఇంతవరకూ ప్రశ్నలు సబబుగానే ఉంటాయి. కానీ, అంతకు మించితేనే సమస్య. సృజన చూపిస్తే, శ్రమిస్తే%ఔ% మన సత్తా ఎలాగూ తెలుస్తుంది. ఒకరి మెప్పు కోసమో, మరొకరిని తక్కువ చూపించడానికో ప్రయత్నిస్తే మాత్రం దీర్ఘకాలంలో పతనం తప్పదు. సాటి ఉద్యోగి తప్పు చేయాలని ఎదురుచూస్తూ%ఔ% చేస్తే దాన్ని ప్రచారం చేస్తూ సంతోషించడం, గ్రూపులుగా విడిపోవడం, నైపుణ్యాన్ని ఇతరులతో పంచుకోకపోవడం, ఇతరుల గురించి చెడుగా మాటలు, పై అధికారిని పొగడ్తలతో ప్రసన్నం చేసుకోవడం%ఔ% లాంటివన్నీ ఆఫీసు రాజకీయాల కిందకే వస్తాయి. ఆఫీసులో ఇలాంటి వాతావరణం ఉంటే స్పష్టంగా తెలిసిపోతుంది. మనం కూడా అందులో భాగస్వాములు కావాలా వద్దా అనే జంజాటమూ మొదలవుతుంది. చాలామంది ఏదన్నా సంస్థలో కొన్నేళ్లకు మించి పనిచేయకపోవడానికి కారణం ఆఫీసు రాజకీయాలే! వాటిలో మునిగిపోయి, అవమాన భారంతో సంస్థ నుంచి బయటికి వచ్చి%ఔ% రాజకీయాలకు బలైపోయానని చెప్పుకోవడం బాధాకరమే. కానీ, వీటిని తప్పించుకోవడం తేలికే అన్నది కార్పొరేట్ పండితుల మాట. ఇందుకోసం చాలా సూచనలే వినిపిస్తాయి కానీ అందులో ముఖ్యమైన కొన్ని అంశాలు మాత్రం తప్పకుండా గుర్తుంచుకోవాలి. విలువల పట్ల కచ్చితంగా ఉండేవారిని ఆఫీసు రాజకీయాల్లోకి దింపేందుకు ఎవరూ బలవంతపెట్టరు. మీ గురించో ఇతరుల గురించో వినిపించే ప్రతికూలమైన మాటలకు స్పందించే ముందు కాస్త ప్రశాంతంగా ఆలోచించండి. ఆఫీసు నిబంధనలను, లక్ష్యాలను క్రమం తప్పకుండా పాటించినంత కాలం ఏ రాజకీయాలూ మన జోలికి రావు. ఆఫీసుకు సంబంధించి మీ నోటి నుంచి వచ్చే ప్రతి మాటా%ఔ% మరొక చోటికి చేరుతుందని గుర్తుపెట్టుకోండి. ఇతరులకు సాయం చేసేందుకు, అనుమానాలు తీర్చేందుకు సిద్ధంగా ఉండండి. అది మీ గౌరవాన్ని పెంచుతుంది. ఫలితాలు ఎప్పటికైనా బయటపడతాయి. మాటల కంటే ఎక్కువ శబ్దం చేస్తాయి. అందుకని మీ పనినే మాట్లాడనివ్వండి.

పనికి సంబంధించి ఏం చేశాం, అది ఏ దశలో ఉంది, ఎలాంటి ఫలితాలు వచ్చాయి లాంటి విషయాలన్నీ నోట్ చేసి ఉంచుకోండి. చిన్నచిన్న తప్పులే! ఆది నిష్ఠూరమే మేలు: సరే అని ఒప్పుకోవడం తేలిక%ఔ% ఆ తర్వాత తప్పుకోవడం అసాధ్యంగా మారిపోవచ్చు. పై అధికారి పెట్టే బాధ్యత కావచ్చు, కొలీగ్ అడిగే సాయం కావచ్చు, వచ్చిన పనిలో నాణ్యత కావచ్చు%ఔ% తలాడించే ముందు ఒక్క క్షణం ఓపిక పడితే, ఆ పని చేయడంలో సాధకబాధకాలను ముందే నివృత్తి చేసుకుంటే పని సజావుగా సాగిపోతుంది. లేకపోతే తిట్టుకుంటూ పని చేయడం అటుంచితే%ఔ% వాయిదాలు వేయడం, మాటామాటా పెరగడం లాంటి సమస్యలు ఎదురవుతాయి.

**వైఫల్యాల బరువు మనదే:** తీవ్రతను బట్టి ప్రతి వైఫల్యమూ ఎంతో కొంత ప్రభావం చూపిస్తుంది. ఆ విస్ఫోటనంలో అసహనం బయటపడటం సహజం. దాంతో ఒకరి మీద ఒకరు నిందలు వేసుకోవడమో, తప్పు నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడమో జరుగుతుంటుంది. గెలుపోటములలో ఒక భాగంగా వైఫల్యాన్ని అంగీకరించినప్పుడు, పరిస్థితులను అంచనా వేసేందుకు గొప్ప అవకాశంగా భావించినప్పుడు%ఔ% అసహనం ఉండదు.

**మనసా రిలాక్స్:** నిరూపించుకోవాలంటే కష్టపడి తీరాల్సిందే. శక్తియుక్తులను పూర్తిగా వినియోగించాల్సిందే! కానీ, అటు శరీరమూ, ఇటు మనసూ ఒత్తిడిలోకి జారకుండా, నీరసించి పోకుండా గమనించుకుంటూ ఉండాలి. పనికీ పనికీ మధ్యలో విశ్రాంతి తీసుకోవడం, పనిగంటల విషయంలో పరిమితి గమనించుకోవడం, కుటుంబంతో కాసేపు సమయం గడపడం, వ్యాయామానికీ తగినంత ప్రాధాన్యం ఇవ్వడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

**సలహాలు వినండి:** పని అన్నాక రకరకాల సలహాలు వినిపిస్తాయి. వినడంలో తప్పు లేదు. వాటి గురించి కాసేపు విశ్లేషించడం వల్ల సమయం వృథా కాదు. మెదడుకి మూతపెట్టేసి, సలహా వినిపిస్తే చిరాకుపడిపోతే%ఔ% కొన్నిసార్లు విలువైన సూచనలు చెవి పక్క నుంచి జారిపోవచ్చు. సలహాలు వినేందుకు సానుకూలంగా లేకపోతే అనుభవజ్ఞులు దూరమైపోవచ్చు.

**సాయం కోసం సిగ్గు వద్దు:** అందరికీ ప్రతి విషయంలోనూ అన్నీ తెలియాలని లేదు. సకలశాస్త్ర పారంగతుడు ఈతలో ప్రావీణ్యుడు కాకపోవచ్చు. కానీ, చాలామంది ఇతరులను అడిగేందుకు సిగ్గుపడతారు. చులకన అవుతామని వాపోతారు. సాంకేతికంగానే కాదు%ఔ% ఏదన్నా కష్టం వచ్చినప్పుడు కూడా దాన్ని ఇతరులతో పంచుకునేందుకు మొహమాటపడతారు.

## మామిడి ఆకులతో ఇంటి చిట్కాలు
# ఎన్ని వ్యాధులను తగ్గించుకోవచ్చో తెలుసా



వేసవి కాలంలో మనకు మామిడి పండ్లు లభిస్తాయి. సీజనల్ ఫ్రూట్ అయిన ఈ పండ్లను వేసవి కాలంలో తింటే అనేక లాభాలను పొందవచ్చు. మామిడి పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవన్నీ మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మామిడి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అజీర్తి, అసిడిటీ, మలబద్ధకం ఉన్నవారు మామిడి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. మామిడి పండ్లలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. అయితే కేవలం పండ్లే కాదు, మామిడి ఆకులు కూడా మనకు ఎన్నో లాభాలను అందిస్తాయి. ఆయుర్వేద ప్రకారం ఈ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి అనేక వ్యాధులను నయం చేసేందుకు దోహద పడతాయి.

**షుగర్ పూర్తిగా మాయం..**

డయాబెటిస్ ఉన్నవారికి మామిడి ఆకులను ఒక వరంగా చెప్పవచ్చు. 10 నుంచి 15 మామిడి ఆకులను తీసుకుని బాగా కడిగి ఒక పాత్రలోని నీటిలో వాటిని వేసి ఆ నీళ్లను బాగా మరిగించాలి. అనంతరం ఆ నీళ్లను చల్లార్చి రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఉదయం ఆ నీటిని వడకట్టి పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాలి. ఇలా రోజూ చేస్తుంటే కొద్ది రోజుల్లోనే ఫలితం కనిపిస్తుంది. షుగర్ లెవల్స్ పూర్తిగా అదుపులోకి వస్తాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. అయితే ఇలా నీళ్లను తయారు చేసే సదుపాయం లేని వారు మామిడి ఆకులను నీడలో ఎండబెట్టి పొడిగా చేసి దాన్ని నిల్వ చేసుకోవాలి. ఈ పొడిని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి ఉదయం పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాలి. షుగర్ మరీ ఎక్కువగా ఉన్నవారు రాత్రి పూట భోజనానికి ముందు కూడా ఈ నీళ్లను తాగాలి. ఇలా చేస్తున్నా కూడా షుగర్ అదుపులోకి వస్తుంది.

**చర్మ సమస్యలకు..**

మామిడి ఆకులను కొన్ని తీసుకుని నీడలో ఎండబెట్టాలి. ఆ ఆకులను పొడిగా చేయాలి. అనంతరం ఆ పొడిని పెనంపై వేయించి బూడిదలా మార్చాలి. అందులో కాస్త కొబ్బరినూనె కలిపి మెత్తని పేస్ట్‌లా మార్చాలి. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే మొటిమలు తగ్గిపోతాయి. దీన్ని రాత్రి పూట మొటిమలపై రాసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. దీంతో మొటిమలు తగ్గుతాయి. ఈ మిశ్రమం గాయాలు, పుండ్లు మానేందుకు కూడా పనిచేస్తుంది. మామిడి ఆకులను నీటితో కలిపి మెత్తగా నూరి పేస్ట్‌లా చేయాలి. అందులో కాస్త పెరుగు కలిపి ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి రాయాలి. 15-20 నిమిషాలు ఆగిన తరువాత గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుంటే ముఖంపై ఉండే డల్ నెస్ తగ్గుతుంది. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖం అందంగా కనిపిస్తుంది.

**జుట్టు పెరిగేందుకు..**

మామిడి ఆకులను నీటితో కలిపి మెత్తగా నూరి పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమంలో కాస్త ఆలివ్ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని హెయిర్ ప్యాక్‌లా జుట్టుకు బాగా రాయాలి. 20 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. తరచూ ఈ హెయిర్ ప్యాక్‌ను ఉపయోగిస్తుంటే శిరోజాలు కాంతివంతంగా మారి మెరుస్తాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. చుండ్రు తగ్గిపోతుంది. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను మీరు స్నానం చేసే నీటిలో కలిపి ఆ నీటితో స్నానం చేయండి. దీంతో చర్మంపై ఉండే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా దురద నుంచి ఉపశమనం లభిస్తుంది. మామిడి ఆకులను నీటితో కలిపి నూరి మెత్తని పేస్ట్‌లా చేసి అందులో కాస్త కొబ్బరినూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి.

**ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..**

మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీటిలో కాస్త తేనె కలిపి తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభించి రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. మామిడి ఆకుల నుంచి రసం తీసి దాన్ని కొద్దిగా వేడి చేయాలి. ఆ రసాన్ని ఒకటి లేదా రెండు చుక్కల చొప్పున చెవిలో వేయాలి. దీంతో చెవి నొప్పి, చెవి ఇన్ఫెక్షన్ తగ్గుతాయి. మామిడి ఆకులను కాల్చగా వచ్చే పొగను పీలుస్తుంటే వెక్కిళ్లు తగ్గిపోతాయి. గొంతులో గరగర, మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఒక కప్పు మోతాదులో రోజూ తాగుతుంటే బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ మిశ్రమం ఎంతో మేలు చేస్తుంది. ఇలా మామిడి ఆకులతో అనేక చిట్కాలను పాటించి అనేక వ్యాధులను తగ్గించుకోవచ్చు. అయితే అలర్జీలు ఉన్నవారు మామిడి ఆకులను ఉపయోగించకూడదు.

# గుండె జబ్బులు రావొద్దంటే ఇవి తినాల్సిందే..! ఇంకా ఎన్ని లాభాలో తెలుసా..?



పిస్తాపప్పులు అనేక పోషకాలను అందించే అద్భుత ఆహారం. వీటి ద్వారా శరీరానికి ఆరోగ్యం, కంటి ఆరోగ్యం, హృదయ ఆరోగ్యం, మెదడు ఆరోగ్యం పెరుగుతాయి. విటమిన్ 6, యాంటీ ఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు వంటి పోషకాలు ఇందులో అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడంలో సహాయపడతాయి, అనేక రుగ్మతల నుండి రక్షిస్తాయి. పిస్తాపప్పులలో విటమిన్లు, ఖనిజాలు, ఇతర అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయి. పిస్తాపప్పులలో ఉండే విటమిన్ 6 రక్తంలో హిమోగ్లోబిన్ పెరగడానికి సహాయపడుతుంది. హిమోగ్లోబిన్ పెరిగితే శరీర కణాలకు ఆక్సిజన్ సమృద్ధిగా అందుతుంది. ఆక్సిజన్ సరిపడా అందడం వల్ల శరీరంలోని అన్ని అవయవాలు సక్రమంగా పనిచేస్తాయి. రోగనిరోధక శక్తి బలపడటానికి పిస్తాపప్పులు సహకరిస్తాయి. దీని వల్ల చిన్న చిన్న వైరల్ వ్యాధుల నుంచి శరీరం రక్షించబడుతుంది. ఒక అమెరికన్ విశ్వవిద్యాలయం. చేసిన అధ్యయనం ప్రకారం పిస్తాపప్పులు కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తేలింది. పిస్తాపప్పులలో లుటిన్, జియాక్సంతిన్ అనే సూక్ష్మపోషకాలు ఉంటాయి. గుడ్లలో కేవలం లుటిన్ మాత్రమే ఉంటుంది. కానీ పిస్తాపప్పులలో రెండు సూక్ష్మపోషకాలు కలిసి పనిచేస్తాయి. ఇవి కంటి రెటీనా ఆరోగ్యాన్ని కాపాడటంలో ముఖ్యమైనవి. కంటి చూపు మందగించకుండా చూసుకోవాలంటే పిస్తాపప్పులు సహాయపడతాయి. వయస్సు పెరుగుతున్నప్పుడు వచ్చే మాక్యులర్ డిజనరేషన్ వంటి కంటి సమస్యలు తగ్గడానికి ఇది సహకరిస్తుంది. పిస్తాపప్పులలో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇవి హృదయ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మంచి కొవ్వులు అయిన మోనో, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. దీని వల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. అదనంగా శరీరంలోని శక్తి స్థాయిని పెంచటానికి కూడా ఇవి ఉపయోగకరంగా ఉంటాయి. ఆరోగ్యవంతమైన జీవనవిధానాన్ని అలవర్చుకోవాలంటే పిస్తాపప్పులు ఖచ్చితంగా తినాలి. వృద్ధాప్యంలో దృష్టి మందగించడాన్ని చాలా మంది ఎదుర్కొంటారు. ఈ సమస్యను తగ్గించడంలో పిస్తాపప్పులు సహాయపడతాయి. 57 గ్రాముల పిస్తాపప్పులను 12 వారాల పాటు నిరంతరం తినడం వల్ల రెటీనా ఆరోగ్యం మెరుగుపడుతుందని పరిశోధనలు వెల్లడించాయి. రెటీనా బలంగా ఉంటే కంటి చూపు క్రమంగా మెరుగవుతుంది. దీని వల్ల వృద్ధులు తమ దైనందిన జీవితంలో తక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటారు. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే పిస్తాపప్పులను ఆహారంలో చేర్చడం మంచిది. పిస్తాపప్పులలో ఉండే మరికొన్ని పోషకాలు మెదడుకు మేలు చేస్తాయి. జ్ఞాపకశక్తి సంబంధిత సమస్యలు తగ్గించడంలో పిస్తాపప్పులు ఉపయోగపడతాయి. మతిమరుపు, అల్జీమర్ వంటి వ్యాధుల బారిన పడకుండా ఉండటానికి ఇవి సహాయపడతాయి. మెదడు ఉత్తమంగా పనిచేయడానికి అవసరమైన పోషకాలను పిస్తాపప్పులు అందిస్తాయి. రోజూ కొంతమేర పిస్తాపప్పులను తీసుకోవడం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. విద్యార్థులు, వృద్ధులు సమానంగా దీని ప్రయోజనాలను పొందగలుగుతారు.

# లో బీపీ ఉందా..? అందుకు కారణాలు ఏమిటి, దాని లక్షణాలు, ఏ ఆహారం తినాలో తెలుసుకోండి..!

ప్రస్తుతం చాలా మందికి హైబీపీ వస్తున్న విషయం విదితమే. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. అయితే కొందరు లో బీపీతో కూడా బాధ పడుతుంటారు. లో బీపీ సమస్య ఉంటే కొందరిలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ కొందరికి మాత్రం పలు లక్షణాలు కనిపిస్తుంటాయి. లో బీపీ సమస్య వచ్చేందుకు కూడా కొన్ని కారణాలు ఉంటాయి. అయితే లక్షణాలు లేకుండా లోబీపీ ఉంటే పెద్దగా ఆందోళన చెందాల్సిన పనిలేదని, కానీ లక్షణాలతో లో బీపీ ఉంటే మాత్రం కచ్చితంగా జాగ్రత్తలను పాటించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. డీహైడ్రేషన్ బారిన పడిన వారిలో సహజంగానే లో బీపీ వస్తుంటుంది. శరీరంలోని ద్రవాలు వేడి లేదా పలు ఇతర కారణాల వల్ల త్వరగా ఖర్చవుతాయి. దీంతో ఎలక్ట్రోలైట్స్ అసమతుల్యత ఏర్పడుతుంది. ఫలితంగా డీ హైడ్రేషన్ బారిన పడతారు. ఇలాంటి సమయాల్లో లో బీపీ వస్తే మాత్రం చాలా ప్రమాదమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**కారణాలు ఇవే..**

కొందరు రోజంతా ఎలాంటి పనిచేయకుండా బద్ధకంగా ఉంటారు. లేదా నిరంతరం కంప్యూటర్ ఎదుట కూర్చుని పనిచేస్తూ ఎలాంటి వ్యాయామం కూడా చేయరు. అలాగే నిద్ర కూడా ఎక్కువగా పోతుంటారు. అతిగా నిద్రిస్తుంటారు. దీంతో శరీర హృదయ సంబంధ వ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. రక్త సరఫరా సరిగ్గా ఉండదు. ఇది లో బీపీకి దారి తీస్తుంది. గర్భంతో ఉన్న మహిళలు కూడా కొన్ని సార్లు లోబీపీ బారిన పడే అవకాశాలు ఉంటాయి.




గర్భంతో ఉన్న సమయంలో మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత కొన్ని సార్లు ఏర్పడుతుంది. దీంతో రక్త నాళాలు వెడల్పుగా మారుతాయి. దీని వల్ల బీపీ తగ్గుతుంది. అయితే ఎలాంటి లక్షణాలు లేకుండా లో బీపీ ఉంటే కంగారు పడాల్సిన పనిలేదు. కానీ ఏవైనా లక్షణాలు ఉంటే మాత్రం కచ్చితంగా డాక్టర్‌ను కలవాల్సి ఉంటుంది.

**లక్షణాలు..**

వయస్సు మీద పడడం, గుండె సంబంధిత సమస్యలు ఉండడం, గుండె సాధారణం కన్నా తక్కువ వేగంగా కొట్టుకోవడం, హార్ట్ ఫెయిల్యూర్ అవడం, థైరాయిడ్ సమస్యలు, షుగర్ లెవల్స్ పడిపోవడం, పోషకాహార లోపం వంటి కారణాల వల్ల కూడా లోబీపీ వస్తుంది. లోబీపీ వచ్చిన.ప్పుడు కొందరిలో లక్షణాలు కనిపించవు. కానీ కొందరిలో లక్షణాలు కనిపిస్తాయి. లో బీపీ ఉన్నవారిలో తల తిరిగినట్లు అనిపిస్తుంది. కొందరికి స్పృహ కోల్పోతున్నట్లు అవుతుంది. కంటి చూపు మసకగా మారుతుంది. తీవ్రమైన అలసట, నీరసం వస్తాయి. వికారంగా ఉంటుంది. చేసే పనిమీద ధ్యాస పెట్టడం కష్టంగా మారుతుంది. ఆందోళన, కంగారు ఉంటాయి. శరీరం చల్లగా మారుతుంది. పొట్టలో అసౌకర్యం ఏర్పడుతుంది. ఈ లక్షణాలు తరచూ కనిపిస్తూ బీపీ తక్కువగా ఉంటే మాత్రం కచ్చితంగా చికిత్సను తీసుకోవాల్సి ఉంటుంది.

**తీసుకోవాల్సిన ఆహారం..**

లో బీపీ ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు మందులను వాడాలి. అలాగే పలు రకాల ఆహారాలను తరచూ తీసుకోవడం వల్ల కూడా ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. హైబీపీ మాదిరిగా లోబీపీ మరీ అత్యంత ప్రమాదకరం ఏమీ కాకపోయినా లక్షణాలు తరచూ కనిపిస్తుంటే మాత్రం అశ్రద్ధ చేయకూడదు. ఇక లో బీపీ ఉన్నవారు సోడియం ఉండే ఆహారాలను తీసుకోవాలి. ముఖ్యంగా కాస్త ఉప్పు వేసి వేయించిన పల్లీలు, బాదంపప్పు, వాల్ నట్స్, జీడిపప్పు వంటివి తినాలి. అలాగే ఊరగాయలను ఆహారంలో భాగం చేసుకోవాలి. సముద్రపు ఉప్పు లేదా హిమాలయన్ సాల్ట్‌ను ఉపయోగించాలి. నీళ్లను ఎక్కువగా తాగుతుండాలి. ఎలక్ట్రోలైట్స్ అధికంగా ఉండే కొబ్బరి నీళ్లను సేవించాలి. పండ్ల రసాలను తాగుతున్నా ఫలితం ఉంటుంది. మోతాదులో టీ, కాఫీలను తాగవచ్చు. డార్క్ చాకొలెట్‌లను తింటే వాటిల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్ బీపీని కంట్రోల్ చేస్తాయి. ఇలా లో బీపీ ఉన్నవారు పలు జాగ్రత్తలను పాటిస్తే ఈ సమస్య నుంచి సురక్షితంగా ఉండవచ్చు.

# పరిధి దాటని తెలుగు కవిత




నేటి తెలుగు కవిత్వాన్ని ఐదారు దశాబ్దాల కిందటి కవిత్వంతో పోల్చి చూస్తే, అందులో చెప్పుకోదగిన పరిణతి ఏర్పడిందన్నది వాస్తవమే. అయితే, దానికి కారణం చాలావరకు కాలానుగతమైనదే అని చెప్పాలి. సంప్రదాయ రచనారీతి నుంచి పక్కకు తొలగి, అభివ్యక్తి విధానంలో కొత్తదనం, ఔన్నత్యం సాధించడమన్నది ఇతర భారతీయ భాషల్లో ఎలా జరిగిందో తెలుగులో కూడా అలానే జరిగింది. అయినా ఇది సంతోషించదగిన విషయమే. కానీ, తెలుగు కవిత్వంలో వస్తువైవిధ్యం, శిల్పవైవిధ్యం పెరగాలి. ఈ రెండు వైవిధ్యాలు ఇప్పుడు లేవా? అని ప్రశ్నిస్తే ఎందుకు లేవు, ఉన్నాయి. కానీ, అవి ఒక పరిమితికి లోబడి వృత్తపరిధిని దాటలేకపోతున్నాయి, అన్నది సమాధానం. ఇతర భాషల్లోని కవిత్వంలో చోటుచేసుకుంటున్న వస్తుశిల్పాల్లోని వైవిధ్యాన్ని పరిశీలిస్తే తప్ప ఈ సత్యాన్ని గ్రహించలేం. ఆంగ్లకవిత్వాన్ని, బెంగాలీ, అస్సామీ, ఒడియా, పంజాబీ, కన్నడం, త మిళం, మలయాళం లాంటి భారతీయ భాషల కవిత్వ ఆంగ్లానువాదాలనూ ఉన్నత స్థాయి పత్రికల్లో చదవడం ద్వారా ఈ ఉటంకింపు లోని సత్యాన్ని రూఢి చేసుకోవచ్చు. ఆ పత్రికల్లో తెలుగు కవితల ఆంగ్లానువాదాలు అత్యంత అరుదుగా అచ్చవుతాయి. కాబట్టి జాతీయ, అంతర్జాతీయ స్థాయి కవిత్వాన్ని చదవడమే కాకుండా దాన్ని జాగ్రత్తగా పరిశీలించాలన్న మాట. లేకపోతే ఆ భాషల కవిత్వంలోని కొత్త ధోరణులు మనకు పరిచయం కావు. వాటిని చదివితే తప్ప, కవిత్వాన్ని ఇట్లా కూడా రాయొచ్చా అని విస్తుపోయే అవకాశం ఎక్కడినుంచి వస్తుంది!? ఏదైతే మన మస్తిష్కానికి తెలియదో, దాన్ని మన కళ్లు దర్శించలేవు అన్నాడొక మహానుభావుడు. కొత్త రీతులతో పరిచయం మనం కూడా కొత్తపుంతలు తొక్కేలా చేసి, ప్రయోజనాన్ని చేకూర్చుతుంది. 'పద్ధతులను/ధోరణులను' అనుసరిస్తూ రాసినంత మాత్రాన ఎవరి రచనలైనా కాపీ రచనలు అయిపోవు. తెలుగు కవిత్వపు స్థాయి ఇతర భాషల్లో కన్న తక్కువగా ఉన్నదని అనడం లేదు. వస్తువైవిధ్యం, శిల్ప వైవిధ్యం పెరగాలనేదే ఇక్కడ చెప్పదల్చుకున్న ముఖ్య ఉద్దేశం. ఎప్పుడైతే సామాజికత, సామాజిక ప్రయోజనం, సామాజిక స్పృహ కవిత్వంలో తప్పనిసరిగా ఉండవలసిన అంశాలు అనే అభిప్రాయాన్ని స్థిరపరచుకుంటామో, అప్పుడే మన కవిత్వంలో వస్తువులు సగానికి పైగా అదృశ్యమవుతాయి. అదేవిధంగా ప్రేమ, బాల్యం, అమ్మ, నాన్న, పుట్టిన ఊరు వీటి గురించే పదేపదే రాయడం వల్ల అవి అరిగిపోయిన వస్తువులుగా మారిపోతాయి.. మారిపోయాయి కూడా. సామాజికతను కలిగిన వస్తువులతో కవిత్వం రాయడం మంచిదే కానీ, తక్కినవి తప్పకుండా నిరసించదగినవి అని అనలేం కదా! కాబట్టి, అన్నిరకాల అంశాలనూ స్వీకరించగల దృక్పథాన్ని అలవర్చుకుంటే, కవిత్వంలో వస్తువైవిధ్యం పెరుగుతుంది. ఒకే వస్తువును తీసుకుని కవితలు రాయడమనేది సాధారణంగా జరగదు కానీ, 'ఒకే రకానికి చెందిన' వస్తువులను తీసుకుని రాయడం ఇప్పుడు తరచుగా జరుగుతున్నది. పర్సనల్ కవిత్వం, కంప్లయింట్ కవిత్వం, టెంప్లేట్ కవిత్వం పుంఖానుపుంఖాలుగా వెలువడుతున్నాయి. రాయడానికి ఈ ప్రపంచంలో కొన్ని వందల వస్తువులున్నా అవే అవే అంశాలను మళ్లీ మళ్లీ ఎంచుకోవడం సాధారణమైపోయింది. పాత అంశాలనే వస్తువులుగా స్వీకరించినా శైలిలో గాని, శిల్పంలో గాని ఏదైనా కొత్తదనాన్ని ప్రవేశపెడితే, అది కొంతవరకు నయం. అలా కానిపక్షంలో కొంతకాలం తర్వాత మన కవిత్వంలో మొనాటనీ (ఏకరూపత తాలూకు విసుగు) ఏర్పడుతుంది. శిల్పంలో విశిష్టతను సాధించడం కష్టమైన పని. కానీ, శ్రేష్ఠమైన శిల్పం వల్లనే కవిత్వానికి గరిమ సిద్ధిస్తుంది. ఒక వ్యక్తిని కవిగా చేసేది శిల్పమే. శిల్పశ్రేష్ఠత ప్రతిభకు నిదర్శనం అన్నది వివాదరహితమైన విషయం. మంచి వస్తువును స్వీకరించేందుకు ప్రతిభ అవసరం లేదని కూడా చెప్పవచ్చు. మంచి వస్తువును ఎంచుకుని దాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో ప్రతిభ ఉంటుంది కానీ, కేవలం వస్తువును ఎంపిక చేసుకోవడంలోనే ఉండదు. కవిత్వం కోసం మంచి వస్తువులను స్వీకరిస్తే అది కవిని 'మంచి వ్యక్తి'గా, లేదా అభ్యుదయ వ్యక్తిగా నిలబెట్టే అవకాశముంది. శిల్పం చాలా ముఖ్యమైనదని చెప్పినంత మాత్రాన వస్తువును చిన్నచూపు చూసే అవసరం లేదు. వస్తువు, శిల్పం రెండూ బాగుండాలి. కానీ, మనం అనుకునేవే మంచి వస్తువులు కానవసరం లేదని గ్రహించాలి. కళ, శిల్పం అనే మాటలు ఇవాళ తిట్టుపదాలైపోయి, వస్తువు, సామాజికతలు అధిక అభిమానాన్ని చూరగొంటున్నాయి. ఒకవేళ సామాజికత అవసరం అని చెప్పినా, అది ఒకే రకమైనదిగా ఎందుకుండాలి? బడుగు జీవుల మీద సహానుభూతితో రాయడం, సంపన్నులనూ దోపిడీదారులనూ విమర్శిస్తూ, నిరసిస్తూ రాయడం, లోకంలోని అన్యాయాలను అపసవ్యతలను చీల్చి చెండాడటం వీటిని మాత్రమే సామాజికతతో కూడిన రచనా విధానాలుగా పరిగణించాలా? సమాజంతో సంబంధం కలిగి ఉన్న మరెన్నో ఇతర విషయాలను కవితా వస్తువులుగా ఎన్నుకుంటే, సామాజికతను చొప్పించడంతో పాటు వైవిధ్యాన్ని చూపినవాళ్లమవుతాం. ఉదాహరణకు, ఏనుగు నరసింహారెడ్డి రాసిన 'గాయపడ్డాకే' అనే కవితను పరిశీలిద్దాం. అందులోని కొన్ని పంక్తులను ఇక్కడ ఇస్తున్నాను.

**చదవండి:** దారిలో నడుస్తుంటే 'చక్కగా నడవరాదా' అంటారొకరువాహనం మీద పోతుంటే డ్రైవింగ్ ఎక్కడ నేర్చుకున్నావంటారొకరు ఏదైనా వస్తువు ధర అడుగుతుంటే నీకు బేరం చేయడం వచ్చా అని దెప్పిపొడుస్తుంది ఆవిడ అన్ని చురకత్తుల్ని తప్పించుకోవాలనుకుంటాను చివరికి గాయపడ్డాకే ఇల్లు చేరుకుంటాను ఈ కవితలో సామాజికత లేదని చెప్పగలమా? ఇటువంటి కవితలు మరెన్నో కూడా మన సాహిత్యంలో ఉంటాయి. దీన్ని కేవలం ఒక శాంపిల్‌గా చూపిస్తున్నాను. కవిత్వంలో సామాజికత లేనంత మాత్రాన కవిత్వ ఊహలోని విశిష్టతను, వినూత్నత్వాన్ని ఇష్టపడకూడదా? ఏ కొత్తదనమూ లేని, అరిగిపోయిన వస్తువులతో రాసిన కవిత్వాన్ని అభిమానిస్తాం కానీ, కల్పనలో వైవిధ్యాన్ని చూపించే కవితలను సామాజికత లేదనే నెపంతో తిరస్కరిస్తాం చిత్రంగా! కేవలం నవ్యత కారణంగానైనా అటువంటి కవిత్వాన్ని అభినందించవచ్చు. శంభు ఆర్ రాసిన ఆంగ్ల కవితకు తెలుగు అనువాదంలోని ఒక భాగాన్ని ఇస్తున్నాను. చదివి, వస్తువులోని %ఋుతీఱవ%ం% ని ఆనందించండి. ఫుట్ పాత్ మీదనుండి రోడ్డుమీదికి అడుగు వేస్తూ, పెద్ద వానచినుకులను సామూహిక ఆత్మహత్యల నుండి రక్షించేందుకు నా గొడుగును విప్పుతాను ఆభిజాత్యం అతిగా వున్న చినుకులు పైన మెరిసే లోహపు శలాక మొనమీద దూకి తమను తాము అంతమొందించుకుంటాయి మిగతావి టప్పుమని మెత్తని శబ్దం చేస్తూ నల్లని గుడ్డమీద పడుతై సామాజికత అనే విషయాన్ని పక్కనపెట్టి చూస్తే, (లాగా)ను వస్తువు చేసుకుని ఆంగ్ల కవితను రాశాడొకాయన! అదేవిధంగా మరి అనేది ఒక ఆంగ్లకథకు శీర్షిక. నిజానికి ఈ రెండు ఆత్మాశ్రయ రచనలు కావు. సమాజపు పోకడలతో పరోక్షమైన సంబంధం కలిగి ఉన్నవే. అనే ప్రశ్నను ఇతివృత్తం చేసుకొని కథను అల్లడం ఎంత అపురూపమైన విషయం! ఈ కవిత, కథలు జాతీయ స్థాయిని కలిగిన ప్రసిద్ధ పత్రికల్లో వచ్చాయి. ఇట్లా అరుదైన చిన్న అంశాలను వస్తువులుగా, ఇతివృత్తాలుగా చేసుకుని వాటి చుట్టూ మంచి శిల్పాన్ని అల్లుతూ రచనలు చేయడం వస్తువైవిధ్యానికి, శిల్పవైవిధ్యానికి తోడ్పడుతుంది. అయితే, అలా రాయడం వల్ల సమాజానికి ఏం ప్రయోజనం చేకూరుతుంది, అనే ఒక ప్రశ్న తలెత్తుతుంది ఇక్కడ. సమాజానికి పెద్దమొత్తంలో చేకూరకపోయినా సాహిత్యానికి చేకూరుతుంది కదా అంటే, అది వృథా అనేవాళ్లుంటారు మనలో చాలా మంది. అంటే ఒకే పద్ధతిలో డైరెక్ట్‌గా రాసినవే మంచివి అని అర్థం. ఇట్లాంటి వైఖరి వలన తెలుగు కవిత్వంలో వస్తుశిల్పాల వైవిధ్యం కొరవడుతున్నది. ఒకే వస్తువును తీసుకుని కవితలు రాయడమనేది సాధారణంగా జరగదు కానీ, 'ఒకే రకానికి చెందిన' వస్తువులను తీసుకుని రాయడం ఇప్పుడు తరచుగా జరుగుతున్నది. పర్సనల్ కవిత్వం, కంప్లయింట్ కవిత్వం, టెంప్లేట్ కవిత్వం పుంఖానుపుంఖాలుగా వెలువడుతున్నాయి. రాయడానికి ఈ ప్రపంచంలో కొన్ని వందల వస్తువులున్నా అవే అవే అంశాలను మళ్లీ మళ్లీ ఎంచుకోవడం సాధారణమైపోయింది.

# సింధు గంగా.. రెండింటిలో ఏ నది పెద్దది?





పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి తర్వాత సింధు జల ఒప్పందాన్ని నిలిపివేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం నుండి, సింధు నది వార్తల్లో నిలిచింది. దాదాపు 3000 కిలోమీటర్ల పొడవున్న ఈ నదిని పాకిస్తాన్ జీవనాధారంగా పరిగణిస్తారు. గంగా నదిని భారతదేశం జీవనాధారంగా పరిగణిస్తున్నట్లే.. కోట్ల విలువైన వ్యాపారం సింధు నది నీటితోనే నడుస్తుంది. సింధు - గంగా నది రెండింటిలో ఏ నది పెద్దది? ఏ నది నీరు ఎక్కువగా ప్రవహిస్తుంది? రెండు నదుల గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను తెలుసుకుందాం. సింధు - గంగా.. రెండు నదులు హిమాలయాల ఒడి నుంచే ఉద్భవించాయి. కానీ వాటి దిశలు మాత్రం పూర్తి భిన్నంగా ఉంటాయి. నదుల విభజనలాగే దేశాలు కూడా విడిపోయాయి. కానీ కోట్లాది మంది ప్రజలు ఈ రెండు నదుల నీటిపై ఆధారపడి ఉన్నారు.

సింధు - గంగా.. రెండు నదులు హిమాలయాల ఒడి నుంచే ఉద్భవించాయి. కానీ వాటి దిశలు మాత్రం పూర్తి భిన్నంగా ఉంటాయి. నదుల విభజనలాగే దేశాలు కూడా విడిపోయాయి. కానీ కోట్లాది మంది ప్రజలు ఈ రెండు నదుల నీటిపై ఆధారపడి ఉన్నారు.

1 / 6

సింధు నది దాని మూలమైన చైనాలోని బోఖర్ చు హిమానీనదం నుంచి అరేబియా సముద్రం వరకు 3180 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. సింధు నది సెకనుకు సగటున 6000 నుండి 7000 క్యూబిక్ మీటర్ల నీటిని (క్యూసెక్స్) తనతో ప్రయాణంలో తీసుకువెళుతుంది.

సింధు నది దాని మూలమైన చైనాలోని బోఖర్ చు హిమానీనదం నుంచి అరేబియా సముద్రం వరకు 3180 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. సింధు నది సెకనుకు సగటున 6000 నుండి 7000 క్యూబిక్ మీటర్ల నీటిని (క్యూసెక్స్) తనతో ప్రయాణంలో తీసుకువెళుతుంది.

2 / 6

గంగా నది తన జన్మస్థలమైన గంగోత్రి హిమానీనదం నుంచి బంగాళాఖాతం వరకు 2,252 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. గంగా నది సెకనుకు సగటున 12,000 నుండి 16,000 క్యూబిక్ మీటర్ల నీటిని తనతో పాటు బంగాళాఖాతం వైపుగా తీసుకువెళు తుంది. భారతదేశంలో సింధు నది 710 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉన్నందున గంగా నది సింధు కంటే పెద్దదిగా పరిగణించడం జరిగింది.

గంగా నది తన జన్మస్థలమైన గంగోత్రి హిమానీనదం నుంచి బంగాళాఖాతం వరకు 2,252 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. గంగా నది సెకనుకు సగటున 12,000 నుండి 16,000 క్యూబిక్ మీటర్ల నీటిని తనతో పాటు బంగాళాఖాతం వైపుగా తీసుకువెళు తుంది. భారతదేశంలో సింధు నది 710 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉన్నందున గంగా నది సింధు కంటే పెద్దదిగా పరిగణించడం జరిగింది.

3 / 6

సింధు నది టిబెట్ (చైనా) నుండి ప్రారంభమై భారతదేశంలోకి ప్రవేశిస్తుంది. ఆ తరువాత పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ద్వారా పాకిస్తాన్‌లోకి ప్రవేశిస్తుంది. సింధు నది అతిపెద్ద భాగం ఇక్కడ ఉంది. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.16 మిలియన్ చదరపు కిలోమీటర్లు ఉంటుంది.

సింధు నది టిబెట్ (చైనా) నుండి ప్రారంభమై భారతదేశంలోకి ప్రవేశిస్తుంది. ఆ తరువాత పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ద్వారా పాకిస్తాన్‌లోకి ప్రవేశిస్తుంది. సింధు నది అతిపెద్ద భాగం ఇక్కడ ఉంది. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.16 మిలియన్ చదరపు కిలోమీటర్లు ఉంటుంది.

4 / 6



గంగానది భారతదేశంలోని ఉత్తరాఖండ్ పర్వతాల నుంచి ఉద్భవించి ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ మైదానాల గుండా ప్రవహిస్తుంది. తర్వాత అది బంగ్లాదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. అక్కడ దీనిని పద్మ అని పిలుస్తారు. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.09 మిలియన్ చదరపు కిలోమీటర్లు.

గంగానది భారతదేశంలోని ఉత్తరాఖండ్ పర్వతాల నుంచి ఉద్భవించి ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ మైదానాల గుండా ప్రవహిస్తుంది. తర్వాత అది బంగ్లాదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. అక్కడ దీనిని పద్మ అని పిలుస్తారు. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.09 మిలియన్ చదరపు కిలోమీటర్లు.

5 / 6

గంగా నది ప్రధాన ఉపనదులలో యమునా, ఘఘ్రా, కోసి, గండక్, సన్, చంబల్ ఉన్నాయి. సింధు నదికి ప్రధాన ఉపనదులు చీనాబ్, సట్లెజ్, బియాస్, రావి నదులు ఉన్నాయి. భారత్ - పాకిస్తాన్‌లలో దాదాపు 30 కోట్ల మంది సింధు నదీ పరీవాహక ప్రాంతంపై, భారతదేశం- బంగ్లాదేశ్‌లలో దాదాపు 40 కోట్ల మంది గంగా నదీ పరీవాహక ప్రాంతంపై ఆధారపడి ఉన్నారు.

గంగా నది ప్రధాన ఉపనదులలో యమునా, ఘఘ్రా, కోసి, గండక్, సన్, చంబల్ ఉన్నాయి. సింధు నదికి ప్రధాన ఉపనదులు చీనాబ్, సట్లెజ్, బియాస్, రావి నదులు ఉన్నాయి. భారత్ - పాకిస్తాన్‌లలో దాదాపు 30 కోట్ల మంది సింధు నదీ పరీవాహక ప్రాంతంపై, భారతదేశం- బంగ్లాదేశ్‌లలో దాదాపు 40 కోట్ల మంది గంగా నదీ పరీవాహక ప్రాంతంపై ఆధారపడి ఉన్నారు.

## 2014లో అక్షయ తృతీయ నాడు బంగారం ధర ఎంత ఉందో తెలుసా? పదేళ్లలో ఎంత పెరిగింది?



ప్రస్తుతం బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. గత పదేళ్లలో విపరీతంగా పెరుగుదల కనిపిస్తోంది. తులం బంగారం కొనాలన్నా భయపడే రోజులు వచ్చాయి. సామాన్యులు సైతం కొనలేని పరిస్థితి ఉంది. మరి గత పదేళ్లలో ఎంత ధర పెరిగిందో చూద్దాం.. బంగారం ధర పెరుగుతూనే ఉంది. గత 10 సంవత్సరాలలో దీని ధర దాదాపు 218 శాతం పెరిగింది. 2014 సంవత్సరంలో అక్షయ తృతీయ నాడు 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 30,000 మాత్రమే ఉండగా, 2024 నాటికి ఇది 218 శాతం పెరిగింది. ప్రస్తుతం అంటే 2025లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు దాదాపు రూ. 95,900పైగా చేరుకుని లక్ష రూపాయలకు చేరుకుంది. ఇది 2014లో అక్షయ తృతీయ నాడు రూ. 30,182గా ఉంది. అయితే, కొన్ని రోజుల క్రితం బంగారం 10 గ్రాములకు రూ. లక్ష దాటింది.ది ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం.. 2025 సంవత్సరంలోనే బంగారం ధర 31 శాతం పెరిగింది. అలాగే, అందులో ఎంత శాతం పెరుగుదల, తగ్గుదల నమోదైందో తెలుసుకుందాం.2015లో బంగారం 11 శాతం ప్రతికూల రాబడిని ఇచ్చింది. అలాగే 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.26,936గా ఉంది. అయితే 2016 సంవత్సరంలో బంగారం 11 శాతం సానుకూల రాబడిని ఇచ్చింది. అలాగే ధర 10 గ్రాములకు రూ.29,805కి పెరిగింది. అయితే, 2017 సంవత్సరంలో బంగారం మళ్ళీ 3 శాతం ప్రతికూల రాబడిని ఇచ్చింది. అలాగే ధర 10 గ్రాములకు రూ. 28,873 వద్ద ఉంది. 2018లో బంగారం 9 శాతం రాబడిని ఇచ్చింది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 31,534. కాగా, 2019లో బంగారం 1 శాతం రాబడిని ఇచ్చింది ధర 10 గ్రాములకు రూ. 31,729 ఉంది.

**బంగారం ధర:**

2020 సంవత్సరంలో కోవిడ్ సమయంలో బంగారం 47 శాతం రాబడిని ఇచ్చింది. అలాగే 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.46,527.

అదేవిధంగా 2021లో బంగారం 2 శాతం రాబడిని ఇచ్చింది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.47,676.

2022లో బంగారం 7 శాతం రాబడిని ఇచ్చింది. అలాగే ధర 10 గ్రాములకు రూ.50,808కి పెరిగింది.

2023లో బంగారం 18 శాతం గొప్ప రాబడిని ఇచ్చింది. అలాగే ధర 10 గ్రాములకు రూ.59,845కి చేరుకుంది.

2024లో బంగారం 22 శాతం బలమైన రాబడిని ఇచ్చింది. అలాగే ధర 10 గ్రాములకు రూ.73,240గా ఉంది

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు.. కానీ ఈ కంపెనీ షేర్లు నష్టాల్లో..



ఈ క్రమంలో ప్రస్తుతం రిలయన్స్, భారత్ ఎలక్ట్రిక్, సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, జేఎస్‌డబ్ల్యు స్టీల్ వంటి కంపెనీల స్టాక్స్ టాప్ 5 లాభాల్లో ఉండగా, శ్రీరామ్ ఫైనాన్స్, టెక్, ఎటర్నల్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా సంస్థల.. దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ సూచీలు రాణిస్తున్నాయి. సెన్సెక్స్ 130 పాయింట్ల లాభంతో స్టార్ట్ కాగా.. నిఫ్టీ 24,100 దగ్గర మొదలైంది. సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎంఅండ్‌ఎం, సన్‌ఫార్మా, ఎటర్నల్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ, ఎన్టీపీసీ, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. మారుతీ సుజుకీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. మార్కెట్ రోజులో ఎగువ స్థాయిలో ట్రేడవుతోంది. నిఫ్టీ 250 పాయింట్లకు పైగా పెరిగింది. బ్యాంక్ నిఫ్టీ దాదాపు 1.5% పెరిగి 750 పాయింట్లు పెరిగింది. మిడ్‌క్యాప్ దాదాపు 1.5% పెరిగింది. సెన్సెక్స్ 1,000 పాయింట్లు పెరిగి 80,200 దాటింది. ఈ క్రమంలో ప్రస్తుతం రిలయన్స్, భారత్ ఎలక్ట్రిక్, సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, జేఎస్‌డబ్ల్యు స్టీల్ వంటి కంపెనీల స్టాక్స్ టాప్ 5 లాభాల్లో ఉండగా, శ్రీరామ్ ఫైనాన్స్, %ఎజా% టెక్, ఎటర్నల్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా సంస్థల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉన్నాయి. ఈ రికార్డు పెరుగుదల అనేక ఆర్థిక సూచికలు, షేర్ బాజార్లలో ప్రగతిని సూచిస్తూ, ప్రముఖ రంగాలలో వృద్ధిని చూపిస్తోంది. నికర లాభాలు, పలు కీలక రంగాలలో పాజిటివ్ పనితీరుతో, మ్యూచువల్ ఫండ్స్, ఇన్వెస్టర్ల మధ్య నమ్మకం కూడా పెరిగింది.

## ఖాతాదారులకు ఆ బ్యాంకుల షాక్ భారీగా వడ్డీ రేట్ల తగ్గింపు..!

భారతదేశంలో బ్యాంకింగ్ రంగంలో పెరిగిన టెక్నాలజీ కారణంగా విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ముఖ్యంగా నగదు లావాదేవీలు అవసరం లేకుండా డిజిటల్ చెల్లింపులు పెరిగాయి. ఈ నేపథ్యంలో చాలా మంది ఖాతాదారులు తమ సొమ్ము సేవింగ్స్ బ్యాంకు ఖాతాల్లోనే ఉంచుకుంటున్నారు. అయితే తాజాగా సేవింగ్స్ బ్యాంకు ఖాతాదారులకు కొన్ని బ్యాంకులు షాక్ ఇచ్చాయి. సేవింగ్స్ బ్యాంకు ఖాతాల వడ్డీ రేట్లు గణనీయంగా తగ్గించాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6 శాతానికి చేర్చిన తర్వాత దాదాపు అన్ని బ్యాంకులు పొదుపు ఖాతా డిపాజిట్లపై వడ్డీ రేట్లను తగ్గించాయి. ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) 54వ సమావేశం మరియు 2025%-%26 ఆర్థిక సంవత్సరం మొదటి సమావేశం ముగిసిన తర్వాత ఎంపీసీ సభ్యులు పాలసీ రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. తక్షణమే అమల్లోకి వచ్చేలా రెపోరేటును 6 శాతానికి తగ్గించారని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇటీవల ప్రకటించారు. రెపో రేటు అంటే ఆర్‌బిఐ వాణిజ్య బ్యాంకులకు డబ్బు ఇచ్చే రేటు. రెపో రేటు తగ్గింపు రుణాలు, పెట్టుబడులను పెంచే లక్ష్యంతో ఉంటుంది. ఆర్‌బీఐ రెపో రేటును తగ్గించిన తర్వాత హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, యస్ బ్యాంక్ వంటి బ్యాంకులు సేవింగ్స్ ఖాతాల వడ్డీ రేట్లను తగ్గించాయి.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పొదుపు ఖాతాలపై వడ్డీ రేటును 0.25 శాతం తగ్గించింది. దేశంలో అతిపెద్ద ప్రైవేట్ రంగ రుణదాత రూ. 50 లక్షల కంటే తక్కువ డిపాజిట్లపై పొదుపు ఖాతాలపై 2.75 వడ్డీని, రూ. 50 లక్షల కంటే ఎక్కువ డిపాజిట్లపై 3.25 శాతం వడ్డీని అందించనుంది. ప్రైవేట్ రంగ రుణదాత కూడా తన స్థిర డిపాజిట్ రేట్లను 0.35 శాతం తగ్గించి 0.40 శాతానికి తగ్గించింది. ఈ సవరించిన వడ్డీ రేట్లు ఏప్రిల్ 1, 2025 నుంచి అమల్లోకి వచ్చింది.

ఐసీఐసీఐ బ్యాంక్

ఐసీఐసీఐ బ్యాంక్ తన సేవింగ్స్ ఖాతాల డిపాజిట్ వడ్డీ రేటును 0.25 శాతం తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. తమ కస్టమర్లు రూ. 50 లక్షల వరకు తమ పొదుపు బ్యాంకు నిల్వలపై 2.75 శాతం వడ్డీ రేటును పొందేందుకు అర్హులు అని పేర్కొంది. ఈ కొత్త వడ్డీ రేట్లు ఏప్రిల్ 16, 2025 నుంచి అమల్లోకి వచ్చాయి.

యాక్సిస్ బ్యాంక్

యాక్సిస్ బ్యాంక్ పొదుపు ఖాతాలపై వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. రూ. 50 లక్షల లోపు పొదుపు ఖాతా నిల్వలు ఉన్న కస్టమర్లకు 2.75 శాతం వడ్డీ రేటు లభిస్తుంది. రూ. 50 లక్షల నుంచి రూ. 2,000 కోట్ల లోపు నిల్వలు ఉన్న వ్యక్తులు సంవత్సరానికి 3.25 శాతం పొందవచ్చు.

ఫెడరల్ బ్యాంక్

ఫెడరల్ బ్యాంక్ తన పొదుపు ఖాతాల డిపాజిట్లపై మొత్తాన్ని 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఇది 2025 ఏప్రిల్ 17 నుంచి అమల్లోకి వచ్చింది. సేవింగ్స్ ఖాతాదారులు ఇప్పుడు రూ. 50 లక్షల వరకు డిపాజిట్లపై 2.75 శాతం వరకు పొందుతారు.

యస్ బ్యాంక్

యస్ బ్యాంక్ తన పొదుపు ఖాతాలపై తగ్గించిన వడ్డీ రేట్లను ఏప్రిల్ 21, 2025 అమల్లోకి తీసుకొచ్చింది. రూ. 10 లక్షల వరకు డిపాజిట్లు కలిగి ఉన్న బ్యాంక్ కస్టమర్లు ఇప్పుడు సంవత్సరానికి 3 శాతం పొందుతారు. రూ. 10 లక్షల నుంచి రూ. 25 లక్షల మధ్య డిపాజిట్లు 3.5 శాతం పొందుతారు.

# పెట్టుబడి తక్కువ లాభం ఎక్కువ ఇంట్లోనే ఉండి చేసే బిజినెస్‌తో లక్షల్లో లాభం



ట ధూపం కర్రలను తయారు చేయడానికి అవసరమైన పదార్థాలలో గమ్ పౌడర్, బొగ్గు పొడి, వెదురు, నార్సిసస్ పౌడర్, సుగంధ నూనె, నీరు, సువాసన, పూల రేకులు, గంధపు చెక్క, జెలటిన్ కాగితం, రంపపు దుమ్ము, ప్యాకింగ్ పదార్థం ఉన్నాయి. ముడి..మీరు ఉద్యోగం పొందడానికి తీవ్రంగా ప్రయత్నిస్తుంటే. ఎక్కడా ఉద్యోగం రాకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వ్యాపారం కూడా మంచి ఆలోచనే. వ్యాపారం చేయడానికి డబ్బు ఎక్కడి నుండి వస్తుందని కొంతమంది అడుగుతారు. అలాంటి వ్యాపారం గురించి తెలుసుకుందాం. దీనిలో పెద్దగా పెట్టుబడి అవసరం లేదు. ఇంట్లో కూర్చొని లక్షల రూపాయలు సులభంగా సంపాదించవచ్చు. మీకు అగర్‌బత్తి తయారీ వ్యాపారం గురించి తెలుసా? దీని డిమాండ్ జీవితాంతం ఉంటుంది. వివాహాలు, మతపరమైన వేడుకలు, మతపరమైన కార్యక్రమాలలో దీని డిమాండ్ మరింత పెరుగుతుంది.మీడియా నివేదికల ప్రకారం, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ ధూపం కర్రల తయారీ వ్యాపారంపై ఒక ప్రాజెక్ట్ నివేదికను సిద్ధం చేసింది. ఈ నివేదిక ప్రకారం, ఇది పెద్దగా సాంకేతికత అవసరం లేని, ప్రత్యేక రకమైన పరికరాలు అవసరం లేని వ్యాపారం. అలాగే, ఈ వ్యాపారాన్ని తక్కువ డబ్బుతో ప్రారంభించవచ్చు. అగరుబత్తీలు తయారు చేయడానికి విద్యుత్ అవసరం లేదు.అగరుబత్తుల ఉత్పత్తిలో భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ ద్వారా ఉపాధి కల్పన కార్యక్రమం ఆమోదించబడింది. ఖాదీ అగర్‌బత్తి ఆత్మనిర్భర్ మిషన్ అని పిలిచే ఈ కార్యక్రమం దేశంలోని వివిధ ప్రాంతాలలో నిరుద్యోగులు, వలస కార్మికులకు ఉపాధి కల్పించడం, దేశీయ అగర్‌బత్తి ఉత్పత్తిని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. అటువంటి పరిస్థితిలో దీపావళి, ఛాత్ వంటి వివిధ సందర్భాలలో పూజా సామగ్రికి డిమాండ్ పెరుగుతుంది. అందువల్ల ఈ పండుగ సీజన్‌లో అగరుబత్తీల తయారీ వ్యాపారాన్ని సులభంగా ప్రారంభించవచ్చు. అగరుబత్తీలకు డిమాండ్ ఎప్పుడూ ఉంటుంది.ముడి సరుకుధూపం కర్రలను తయారు చేయడానికి అవసరమైన పదార్థాలలో గమ్ పౌడర్, బొగ్గు పొడి, వెదురు, నార్సిసస్ పౌడర్, సుగంధ నూనె, నీరు, సువాసన, పూల రేకులు, గంధపు చెక్క, జెలటిన్ కాగితం, రంపపు దుమ్ము, ప్యాకింగ్ పదార్థం ఉన్నాయి. ముడి పదార్థాల సరఫరా కోసం మీరు మార్కెట్లో మంచి సరఫరాదారులను సంప్రదించవచ్చు అగరుబత్తీలు తయారు చేయడానికి ఎంత ఖర్చవుతుంది?అగరుబత్తీల తయారీలో అనేక రకాల యంత్రాలను ఉపయోగిస్తారు. వీటిలో మిక్సర్ యంత్రాలు, డ్రైయర్ యంత్రాలు, ప్రధాన ఉత్పత్తి యంత్రాలు ఉన్నాయి. భారతదేశంలో అగర్‌బత్తి తయారీ యంత్రం ధర రూ.35000 నుండి రూ.175000 వరకు ఉంటుంది. ఈ యంత్రంతో 1 నిమిషంలో 150 నుండి 200 అగరుబత్తీలను తయారు చేయవచ్చు. ఆటోమేటిక్ మెషిన్ ధర రూ. 90000 నుండి రూ. 175000 వరకు ఉంటుంది. ఒక ఆటోమేటిక్ మెషిన్ ఒక రోజులో 100 కిలోల అగరుబత్తీలను తయారు చేస్తుంది. మీరు దీన్ని చేతితో తయారు చేస్తే, మీరు రూ. 15,000 కంటే తక్కువ ధరకే ప్రారంభించవచ్చు.అమ్మకాలను ఎలా పెంచుకోవాలి?మీ ఉత్పత్తి మీ డిజైనర్ ప్యాకింగ్‌లో అమ్ముడవుతుంది. ప్యాకింగ్ కోసం, ప్యాకేజింగ్ నిపుణుడి సలహా తీసుకొని మీ ప్యాకేజింగ్‌ను ఆకర్షణీయంగా మార్చుకోండి. మీరు అగరుబత్తీలను అమ్మకానికి పెట్టవచ్చు. ఇది కాకుండా, మీ బడ్జెట్ అనుమతిస్తే, కంపెనీ కోసం ఆన్‌లైన్ వెబ్‌సైట్‌ను సృష్టించి, మీ ఉత్పత్తులను మార్కెట్ చేయండి.అగరుబత్తీల నుండి మీరు ఎంత సంపాదిస్తారు?మీరు సంవత్సరానికి రూ. 40 లక్షల వ్యాపారం చేస్తే, 10 శాతం లాభంతో మీరు రూ. 4 లక్షలు సంపాదించవచ్చు. అంటే మీరు ప్రతి నెలా రూ. 35,000 సంపాదించవచ్చు.

# బంగారం చేయిస్తున్నారా.. షాపువారు మీ నుంచి దాచే 5 సీక్రెట్స్ తెలియకుంటే మోసపోతారు



బంగారం కొనడం అనేది భారతీయులకు కేవలం ఆర్థిక పెట్టుబడి మాత్రమే కాదు, ఇది సాంస్కృతిక భావోద్వేగ విలువలతో ముడిపడిన విషయంగా చూస్తారు. అనుభవం. జీవితమంతా దాచుకున్న డబ్బులు, పైసాపైసా పోగేసిన కష్టార్జితం మొత్తం చాలా మంది పసిడి కొనుగోలు చేసి మురిసిపోతుంటారు. అయితే, ఈ అమూల్యమైన లోహాన్ని కొనుగోలు చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించడం ఎంతో అవసరం. లేదంటే గోల్డ్ షాపు వారి చేతిలో మోసపోయే అవకాశం ఉంది. గోల్డ్‌స్మిత్‌లు కొన్ని కీలక రహస్యాలను కొనుగోలుదారుల నుండి దాచవచ్చు, ఇవి మీ ఆర్థిక నిర్ణయాలపై ప్రభావం చూపుతాయి. అందుకే ఈ జాగ్రత్తలు పాటించండి. బంగారం కొనడం అనేది భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం. డబ్బును దాచాలన్నా, పొదుపు చేయాలన్నా, శుభకార్యాలు జరపాలన్నా అన్నింటికీ బంగారంతోనే ముడి పడి ఉంటుంది. అయితే, బంగారం కొనేటప్పుడు బంగారం షాపు వారు చెప్పే లెక్కలను కొంచెం శ్రద్ధగా పరీక్షించుకోవాలి. వారు చెప్తున్న విషయాలను సరిచూసుకోవాలి. లేదంటే బంగారం ధరలు కొండెక్కిన వేళ మోసపోయే ప్రమాదం ఉంది. బంగారం విక్రయదారులు మీ నుంచి దాచే ఈ 5 రహస్యాల గురించి తెలుసుకోండి.

1. సీక్రెట్ చార్జీలు..

బంగారం కొనేటప్పుడు, షాపు వారు అదనపు ఖర్చుల గురించి కొన్నిసార్లు ముందే స్పష్టంగా చెప్పరు. ఇందులో తయారీ ఖర్చులు, వృథా ఖర్చులు, పన్నులు ఉంటాయి. ఈ ఖర్చులు బంగారం ఫైనల్ ధరను గణనీయంగా పెంచుతాయి. కొనుగోలుదారులు ఈ ఖర్చుల గురించి తెలుసుకోకపోతే, వారు ఊహించని ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తుంది.

2. స్వచ్ఛత గురించి తప్పుడు సమాచారం

కొందరు బంగారం షాపువారు, నగలు తయారు చేసేవారు బంగారం స్వచ్ఛత గురించి తప్పుడు సమాచారం ఇస్తారు. ఉదాహరణకు, 22 క్యారెట్ల బంగారం అని చెప్పి, 18 క్యారెట్ల బంగారాన్ని విక్రయించవచ్చు. ఈ విషయాన్ని స్పష్టంగా వెల్లడించకపోవడం వల్ల కొనుగోలుదారులు మోసపోయే అవకాశం ఉంది. కాబట్టి దీని గురించిన సమాచారాన్ని ముందే తెలుసుకుని ఉండాలి.

3. తూకంలో తికమకలు..

బంగారం బరువును కొలిచే సమయంలో, కొందరు తప్పుడు త్రాసులను ఉపయోగించవచ్చు లేదా ఆభరణాల్లో ఉన్న రాళ్లు లేదా ఇతర అలంకరణల బరువును బంగారం బరువుతో కలిపి చూపించవచ్చు. ఇది బంగారం బరువును ఎక్కువగా చూపించి, ధరను పెంచేందుకు దారితీస్తుంది.

4. పాత లేదా రీసైకిల్ చేసిన బంగారం

కొన్ని సందర్భాల్లో పాత లేదా రీసైకిల్ చేసిన బంగారు ఆభరణాలను కొత్తవిగా చూపించి విక్రయిస్తారు. ఇటువంటి బంగారం తరచూ నాణ్యతలో తక్కువగా ఉంటుంది, కానీ కొనుగోలుదారులకు ఈ విషయం తెలియకపోవచ్చు.

5. బైబ్యాక్ నిబంధనలు

బంగారం తిరిగి విక్రయించే సమయంలో తమ బైబ్యాక్ విధానాల గురించి స్పష్టంగా వెల్లడించరు. తిరిగి కొనేటప్పుడు వారు గణనీయమైన మొత్తాన్ని తగ్గించవచ్చు లేదా తక్కువ రేటును అందించవచ్చు. ఈ విషయం కొనుగోలు సమయంలో చెప్పకపోవడం వల్ల కొనుగోలుదారులు నష్టపోవచ్చు.

**ఈ జాగ్రత్తలు తీసుకోండి..**

బంగారం కొనేటప్పుడు, స్వచ్ఛత ధృవీకరణ పత్రాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలి, వివరణాత్మక బిల్లింగ్‌ను అడగాలి, మార్కెట్ రేట్లను సరిపోల్చాలి. ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా మీరు మోసపోకుండా సురక్షితంగా బంగారం కొనుగోలు చేయవచ్చు.

# రైతులకు అలర్ట్.. ఈ పని చేయకుంటే పీఎం కిసాన్ డబ్బులు రావు



రైతులకు ఏడాదికి రూ.6,000 అందుతుంది. ఇటీవల ప్రభుత్వం 19వ విడత పథకం విడుదల చేసింది. ఇప్పుడు 20వ విడత డబ్బులు రావాల్సి ఉంది. ఈ విడత జూన్‌లో విడుదల అయ్యే అవకాశం ఉంది. దీనిపై ఇంకా అధికారిక..

రైతులకు ఆర్థిక ప్రయోజనాలను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనను ప్రారంభించింది. ఈ పథకంలో రైతులు ఏటా మూడు విడతలుగా అందుకుంటారు. ప్రతి విడతలో రైతుల ఖాతాల్లోకి రూ.2వేలు వస్తాయి. అంటే రైతులకు ఏడాదికి రూ.6,000 అందుతుంది. ఇటీవల ప్రభుత్వం 19వ విడత పథకం విడుదల చేసింది. ఇప్పుడు 20వ విడత డబ్బులు రావాల్సి ఉంది. ఈ విడత జూన్‌లో విడుదల అయ్యే అవకాశం ఉంది. దీనిపై ఇంకా అధికారిక సమాచారం రావాల్సి ఉంది. ఈ పీఎం కిసాన్ స్కీమ్ ద్వారా కోట్లాది మంది లబ్ది పొందుతున్నారు.

**ఈ-కేవైసీ అవసరం:** ప్రక్రియను పూర్తి చేసిన రైతులకు పీఎం కిసాన్ యోజన ప్రయోజనాలు అందుబాటులో ఉంటాయి. పీఎం కిసాన్ యోజన నిబంధనల ప్రకారం ఈ-కేవైసీ తప్పనిసరి. ఇ-కెవైసి ప్రక్రియను పూర్తి చేయని రైతులు పథకం ప్రయోజనాలను పొందలేరు. రైతులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఇ-కెవైసిని పొందవచ్చు. ఇది కాకుండా, వారు ఆన్‌లైన్‌లో భూమి కి సంబంధించి డాక్యుమెంట్‌ను సమర్పించాలి.

**ఇ-కేవైసీ ఎలా చేయాలి?**

ముందుగా పీఎం కిసాన్ యోజన అధికారిక వెబ్‌సైట్ కి వెళ్లండి.

దీని తర్వాత, ఎంపిక కనిపిస్తుంది. దాన్ని ఎంచుకోండి.

ఇప్పుడు కొత్త విండో ఓపెన్ అవుతుంది. అందులో మీ ఆధార్ నంబర్‌ను నమోదు చేయండి.

ఆధార్ నంబర్‌ను నమోదు చేసిన తర్వాత గెట్ ఓటీపీపై క్లిక్ చేయండి.

ఇప్పుడు రిజిస్టర్డ్ ఫోన్ నంబర్‌పై వస్తుంది. ఓటీపీని నమోదు చేయండి.

సమర్పించిన తర్వాత ప్రక్రియ పూర్తవుతుంది.

మొబైల్ నంబర్ సహాయంతో పీఎం కిసాన్ యోజనకు లాగిన్ అయిన తర్వాత, మీరు భూమి ధృవీకరణ ఎంపికకు వెళ్లి భూమి పత్రాలను సమర్పించవచ్చు. ప్రభుత్వం పథకం నిబంధనలను కఠినతరం చేసింది. మీరు ల్యాండ్ వెరిఫికేషన్, %వ-ఖ్జ% చేయకపోతే, మీరు పథకం ప్రయోజనాలను కోల్పోతారు.

లబ్ధిదారుల జాబితాలో పేరును తనిఖీ చేయండి

మీరు చేసినట్లయితే, మీరు పథకం లబ్ధిదారుల జాబితాలో మీ పేరును తనిఖీ చేయవచ్చు. జాబితాలోని పేరును తనిఖీ చేసిన తర్వాత, తదుపరి విడతలో మీకు ప్రయోజనం లభిస్తుందో లేదో మీకు తెలుస్తుంది. లబ్ధిదారుల జాబితాలో పేరును తనిఖీ చేయడానికి, మీరు పీఎం కిసాన్ అధికారిక వెబ్‌సైట్‌కి వెళ్లాలి. ఇప్పుడు లబ్ధిదారుల జాబితా ఎంపికకు వెళ్లి రాష్ట్రం, జిల్లా, బ్లాక్, గ్రామం మొదలైన వివరాలను పూరించండి. దీని తర్వాత పీఎం కిసాన్ యోజన లబ్ధిదారుల జాబితా ఓపెన్ అవుతుంది. ఇందులో మీ పేరును చెక్ చేసుకోవచ్చు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
మంగళవారం 29 - 04 - 2025

# పెరిగిన బంగారం, వెండి ధర.. ఎంతంటే



ఈక్విటీ మార్కెట్‌లు ఇటీవల కాలంలో తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. దాంతో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగానే బంగారం ధరలో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. వివిధ ప్రాంతాల్లో గురువారం గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో ఈ కథనంలో తెలుసుకుందాం. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో ఒక తులం బంగారం ధరలు రూ.67,300 (22 క్యారెట్స్), రూ.73,420 (24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. ధరలతో పోలిస్తే ఈ రోజు 10 గ్రాముల బంగారం ధర వరుసగా రూ.200, రూ.220 పెరిగింది.చెన్నైలో గురువారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధరలు రూ.250, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.270 పెరిగింది. దీంతో గోల్డ్ రేటు రూ.67,850 (22 క్యారెట్స్ 10 గ్రామ్స్ గోల్డ్), రూ.74,020 (24 క్యారెట్స్ 10 గ్రామ్ గోల్డ్)కు చేరింది.దేశ రాజధాని నగరం దిల్లీలో బంగారం ధర నిన్నటితో పోలిస్తే పెరిగింది. ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్స్ పసిడి ధర రూ.200 పెరిగి రూ.67,450కు చేరుకోగా.. 24 క్యారెట్ల ధర రూ.220 పెరిగి రూ.73,570 వద్దకు చేరింది. మార్కెట్‌లో కేజీ వెండి ధర నిన్నటితో పోలిస్తే రూ.1,000 పెరిగి రూ.1,00,000 వద్దకు చేరింది.

# తెలుగు రాష్ట్రాల్లోకి రివర్ ఎలక్ట్రిక్ స్కూటర్లు



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: బెంగళూరు కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎలక్ట్రిక్ స్కూటర్ల సంస్థ రివర్ తాజాగా తెలుగు రాష్ట్రాల్లోకి విస్తరిస్తోంది. బుధవారం హైదరాబాద్‌లో తొలి స్టోర్‌ను ప్రారంభించగా మార్చి నాటికి వైజాగ్, విజయవాడ, గుంటూరులో కూడా ఏర్పాటు చేయనుంది. ఈ ఆర్థిక సంవత్సరం ఆఖరునాటికి స్టోర్స్ సంఖ్యను 50కి పెంచుకోనున్నట్లు సంస్థ సీఈవో అరవింద్ మణి తెలిపారు. ప్రస్తుతం ఇండీ పేరిట స్కూటర్లు విక్రయిస్తున్నామని, 2026 నాటికి ఏటా 1,00,000 వాహన విక్రయాల లక్ష్యం సాధించాక రెండో మోడల్‌ను కూడా ప్రవేశపెడతామని ఆయన వివరించారు. యమహా మోటర్ కార్పొరేషన్, టయోటా వెంచర్స్ తదితర దిగ్గజాల నుంచి ఇప్పటివరకు రూ. 550 కోట్లు సమీకరించినట్లు చెప్పారు. ప్రస్తుతం నెలకు సుమారు 500 యూనిట్లుగా ఉన్న అమ్మకాలను వచ్చే మార్చి నాటికి 3,000కి పెంచుకోనున్నట్లు వివరించారు. హైదరాబాద్‌లో ఇండీ ఎలక్ట్రిక్ స్కూటర్ ఆన్ రోడ్ ధర రూ. 1,45,000గా ఉంటుందని, ఒకసారి చార్జింగ్‌తో 120 కి.మీ. వరకు రేంజి ఉంటుందని మణి చెప్పారు.

# ఎయిర్‌లైన్స్ విలీనం.. 700 మంది తొలగింపు!!




ఎయిర్ ఇండియా, విస్తారా ఎయిర్‌లైన్స్ త్వరలో కలిసిపోతున్నాయి. ఈ రెండు విమానయాన సంస్థల విలీనం వందలాది మంది ఉద్యోగాలపై మీదకు వచ్చింది. ఎయిర్ ఇండియా, విస్తారా ఎయిర్‌లైన్స్ రెండింటిలో కనీసం 700 మంది ఉద్యోగులను తొలగించబోతున్నారు. ఇద్దరు అధికారుల ప్రకారం.. ఈ ఏడాది అక్టోబర్ నాటికి దీని అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.అయితే రిటైర్‌మెంట్‌కు చేరుకుంటున్న ఉద్యోగులు, నిర్ణీత కాల ఒప్పందాలు ఉన్న ఉద్యోగులు ఇందులో ఉండరని ఆ ఇద్దరు అధికారులు తెలిపారు. హెచ్‌టీ లైవ్ నివేదిక ప్రకారం.. సుమారు 18,000 మంది ఉద్యోగులున్న ఎయిర్ ఇండియా విస్తారాతో విలీనం కానుంది. ఇందుకోసం దాదాపు 6000 మంది విస్తారా ఉద్యోగులను విలీన యూనిట్‌లో చేయాల్సి ఉంటుంది."అంతర్గత ఫిట్‌మెంట్ ప్రక్రియ పూర్తయింది. త్వరలో తొలగింపుల ప్రకటన ఉంటుంది. స్థిర-కాల ఒప్పందాలు ఉన్న ఉద్యోగులు, త్వరలో పదవీ విరమణ చేయబోయే ఉద్యోగులు మినహా ఎయిర్ ఇండియా, విస్తారా రెండింటిలో దాదాపు 700 మంది ఉద్యోగులను తొలగించే అవకాశం ఉంది" ఒక అధికారి తెలిపారు.అదే సమయంలో పనితీరు ఆధారంగానే ఉద్యోగుల తొలగింపు నిర్ణయం తీసుకున్నట్లు మరో అధికారి తెలిపారు. "నాన్-ఫ్లైయింగ్ ఫంక్షన్‌లలోని ఉద్యోగులకు సంస్థాగత అవసరాలు, వ్యక్తిగత యోగ్యత ఆధారంగా ఉద్యోగాల కేటాయింపు ఉంటుంది" అని మూడో అధికారి చెప్పారు.

# టర్మ్ పాలసీలు మరింత ప్రియం

## ప్రీమియం 10 శాతం వరకు పెంచిన కంపెనీలు




న్యూఢిల్లీ: జీవితానికి జరగరానిది ఏమైనా జరిగితే ఆదుకునే టర్మ్ పాలసీలు మరింత ప్రియంగా మారాయి. కొన్ని బీమా కంపెనీలు ఇప్పటికే ఈ పాలసీల ప్రీమియాన్ని పది శాతం వరకు పెంచేశాయి. మిగతా బీమా కంపెనీలూ త్వరలో ఇదే బాట పడతాయని పరిశ్రమ వర్గాల అంచనా. ఆరు పదుల వయసు దాటిన వారి టర్మ్ పాలసీల ప్రీమియం మరింత ప్రియంగా మారనుంది. బీమా కంపెనీల వార్షిక ప్రీమియం వసూళ్లలో టర్మ్ పాలసీల ప్రీమియం వాటా ఐదు శాతం మాత్రమే. అయినా బీమా కంపెనీలు ఈ పాలసీల ప్రీమియం పెంచేయడం విశేషం.కంపెనీల వారీగా: హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, మ్యాక్స్ లైఫ్, బజాజ్ అలయెన్స్, టాటా ఏఐఏ కంపెనీలు ఇప్పటికే తమ టర్మ్ పాలసీల ప్రీమియం 10 శాతం వరకు పెంచాయి. హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ కంపెనీ 60 ఏళ్ల వయసు పైబడిన వారి టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ ప్రీమియాన్ని 10 శాతం వరకు పెంచింది. మ్యాక్స్ లైఫ్ కంపెనీ కూడా అన్ని వయసుల వారి టర్మ్ పాలసీల ప్రీమియాన్ని ఒకటి నుంచి ఆరు శాతం వరకు పెంచింది. టాటా ఏఐఏ అన్ని వయసుల వారి టర్మ్ పాలసీల ప్రీమియాన్ని మూడు నుంచి 10 శాతం పెంచింది. ఐసీఐసీఐ ప్రూడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ కూడా త్వరలో తన టర్మ్ పాలసీల ప్రీమియాన్ని మూడు నుంచి ఐదు శాతం పెంచబోతున్నట్టు సమాచారం.

### ఎందుకంటే?

పెరిగిన ద్రవ్యోల్బణానికి అనుగుణంగా టర్మ్ పాలసీల ప్రీమియాన్ని సర్దుబాటు చేయాల్సి రావడం.
రిస్క్ కవరేజి ఎక్కుగా ఉండే టియర్- 2 కవరేజిలు పెరిగిపోవడం.
రీ-ఇన్సూరెన్స్ ప్రీమియంలు కూడా పెరిగిపోవడం.

# సామ్‌సంగ్ గెలాక్సీ రింగ్

## తొలిసారిగా స్మార్ట్ రింగ్స్ విభాగంలోకి సంస్థ

## గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, ఫ్లిప్ 6 ఫోన్ల లాంచ్

ప్యారిస్: దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్ దిగ్గజం సామ్‌సంగ్ ప్యారిసలో నిర్వహించిన అన్‌ప్యాక్డ్ కార్యక్రమంలో గెలాక్సీ రింగ్‌ను లాంచ్ చేసింది. తద్వారా కంపెనీ స్మార్ట్ రింగ్‌ల విభాగంలోకి ప్రవేశించింది. ఈ స్మార్ట్ రింగ్ ద్వారా వ్యక్తులు తమ గుండె పనితీరు, నిద్ర, వ్యాయామాలను.. మహిళలైతే తమ రుతు కాలచక్రాన్ని సైతం ట్రాక్ చేసుకునే వీలుంటుంది. 2.3 గ్రాములు, 3 గ్రాముల సైజులో ఉండే ఈ రింగ్ మూడు రంగుల్లో లభిస్తుంది. 10 ఏటీఎం వాటర్ రెసిస్టెన్స్, టైటానియమ్ గ్రేడ్ 5 ఫినిషతో కూడిన ఈ రింగ్ సింగిల్ చార్జ్‌తో ఏడు రోజుల పాటు పనిచేస్తుందని కంపెనీ తెలిపింది. దీని ప్రారంభ ధర 399 డాలర్లు. భారత మార్కెట్‌లో స్మార్ట్ రింగ్ రేటు, ఎప్పటి నుంచి అందుబాటులోకి తేనున్న విషయాల్ని మాత్రం ఇంకా వెల్లడించాల్సి ఉంది.సామ్‌సంగ్ ఈ కార్యక్రమంలో గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, ఫ్లిప్ 6 ఫోన్లతోపాటు గెలాక్సీ వాచ్ 7, గెలాక్సీ వాచ్ 'అల్ట్రా'ను, గెలాక్సీ బడ్స్ 3, 'బడ్స్ ప్రో' ను సైతం లాంచ్ చేసింది. స్నాప్‌డ్రాగన్ 8 జెనరేషన్ 3 చిప్‌సెట్, 7.6 అంగుళాల 120 హెర్ట్జ్ ఏఎమ్ఓఎల్ఈడీ డిస్‌ప్లేతో కూడిన గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6 బేస్ వేరియంట్ (256 జీబీ ర్యామ్) ధర రూ.1,64,999. 512జీబీ రేటు రూ.1,76,999. ఒక టీబీ వేరియంట్ ధర రూ.2,00,999గా ఉంది. గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6లో 256జీబీ వేరియంట్ ధరను కంపెనీ రూ.1,09,999గా నిర్ణయించింది. తన కొత్త ఉత్పత్తుల ప్రీ- బుకింగ్‌ను బుధవారం నుంచి ప్రారంభించిన సామ్‌సంగ్.. ఈనెల 24 నుంచి విక్రయాలు ప్రారంభమవుతాయని వెల్లడించింది.

# వచ్చే 2-3 ఏళ్లలో 10 లక్షల ఉద్యోగాలు!



భారతదేశ సాంకేతిక రంగంలో రానున్న 2-3 ఏళ్లకుగాను 10 లక్షల మంది టెక్నాలజీ ఇంజినీర్ల అవసరం ఉందని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంగీతా గుప్తా అంచనా వేశారు. విద్యార్థుల్లో కంపెనీలకు అవసరమయ్యే నైపుణ్యాలను పెంచితే తప్పా ఈ డిమాండ్‌ను పూడ్చలేమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సంగీతా గుప్తా మాట్లాడుతూ..'రాబోయే 2-3 ఏళ్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పాటు ఇతర రంగాల్లో అధునాతన నైపుణ్యాలు కలిగిన దాదాపు 10 లక్షల మంది టెక్ ఇంజినీర్ల అవసరం ఉంది. దురదృష్టవశాత్తు కళాశాలలు విద్యార్థులకు తగినంత ప్రాక్టికల్ నైపుణ్యాలను అందించడం లేదు. దేశవ్యాప్తంగా నెలకొనే ఇంజినీర్ల కొరతను తీర్చాలంటే విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేలా ?ప్రభుత్వం శిక్షణ అందించాలి. ఏఐ, బిగ్ డేటా అనలిటిక్స్, సైబర్-సెక్యూరిటీ వంటి రంగాల్లో భారీ ఉద్యోగాలు రానున్నాయి. ప్రస్తుతం ఆయా రంగాల్లో పని చేస్తున్నవారు కూడా అధునాతన నైపుణ్యాలు పెంచుకోవాలి. వేగంగా మారుతున్న డిజిటల్ టెక్నాలజీలో కొలువులు సాధించాలంటే నిత్యం కొత్త సాంకేతికతనే నేర్చుకోవాల్సిందే'నని చెప్పారు.కంపెనీ అవసరాలకు తగిన నైపుణ్యాలు లేకపోవడం వల్ల 80,000 ఉద్యోగాలను భర్తీ చేయలేకపోయామని గత నెలలో టీసీఎస్ తెలిపింది. మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఏఐపై శిక్షణ పొందిన ఉద్యోగుల సంఖ్యను కూడా రెట్టింపు చేసినట్లు చెప్పింది. ప్రముఖ ఇంజినీరింగ్, నిర్మాణ సంస్థగా పేరున్న లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్ జూన్‌లో తమ ఐటీ, ఐటీ ఆధారిత సేవల యూనిట్‌లో 20,000 ఇంజినీర్ల కొరత ఉందని పేర్కొంది. 2028లో డిజిటల్ నైపుణ్యాలకు సంబంధించిన డిమాండ్ సరఫరా అంతరం 25 శాతం నుంచి 29 శాతానికి పెరుగుతుందని నాస్కామ్ అంచనా వేసింది. మార్కెట్‌లో ఉద్యోగ ఖాళీలు ఉన్నప్పటికీ సరైన నైపుణ్యాలు లేక కంపెనీలు కొంత ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తుంది.దేశ టెక్నాలజీ రంగ ఆర్థిక వ్యవస్థ 250 బిలియన్ల డాలర్లు(సుమారు రూ.20 లక్షల కోట్లు)గా ఉంటుందని అంచనా. ప్రస్తుతం ఈ రంగంలో దాదాపు 5.4 మిలియన్ల(54 లక్షల) మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. దేశ స్థూల జాతీయోత్పత్తిలో టెక్నాలజీ సేవలు 7.5 శాతంగా నమోదవుతున్నాయి.

# ఫ్లాట్‌గా కదలాడుతున్న స్టాక్‌మార్కెట్ సూచీలు



దేశీయ స్టాక్‌మార్కెట్లు గురువారం ఉదయం లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఉదయం 9:41 సమయానికి నిఫ్టీ 18 పాయింట్లు పెరిగి 24,348కు చేరింది. సెన్సెక్స్ 53 పాయింట్లు లాభపడి 79,974 వద్ద ట్రేడవుతోంది.అమెరికా డాలర్ ఇండెక్స్ 104.96 పాయింట్ల వద్దకు చేరింది. క్రూడ్‌ఆయిల్ బ్యారెల్ ధర 84.86 అమెరికన్ డాలర్ల వద్ద ఉంది. యూఎస్ 10 ఏళ్ల బాండ్ ఈల్డ్‌లు 4.28 శాతానికి చేరాయి. అమెరికా మార్కెట్లు గడిచిన సెషన్‌లో లాభాలతో ముగిశాయి. ఎస్ అండ్ పీ 1.02 శాతం, నాస్‌డాక్ 1.2 శాతం లాభపడ్డాయి.మార్కెట్ గరిష్టాల వద్ద మదుపర్లు భారీగా అమ్మకాలు చేశారు. దాంతో బుధవారం దేశీయ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఇటీవల బాగా పెరిగిన లోహ, వాహన, ఐటీ షేర్లకు లాభాల స్వీకరణ ఎదురైంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోతలపై అనిశ్చితి పెరగడంతో అంతర్జాతీయ సంకేతాలు ప్రతికూలంగా మారాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి 2 పైసలు తగ్గి 83.51 వద్ద ముగిసింది. బ్యారెల్ ముడిచమురు 0.24% లాభంతో 84.86 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో షాంఘై, హాంకాంగ్ నష్టపోగా, సియోల్, టోక్యో లాభపడ్డాయి. ఐరోపా సూచీలు మెరుగ్గా ట్రేడయ్యాయి.

## 2024-25లో ఈ పరిశ్రమ విలువ రూ.23,100 కోట్లకు

## గ్రాంట్ థాంటన్ భారత్ నివేదిక

# గేమింగ్ హవా



హైదరాబాద్, బిజినెస్ : భారత గేమింగ్ పరిశ్రమ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 20 శాతం వృద్ధితో రూ.23,100 కోట్లకు చేరుకుంటుందని గ్రాంట్ థాంటన్ భారత్, ఈ%-%గేమింగ్ ఫెడరేషన్ నివేదిక వెల్లడించింది. అయిదేళ్లలో ఈ రంగం దేశ, విదేశ ఇన్వెస్టర్ల నుంచి 2.8 బిలియన్ డాలర్ల నిధులను అందుకుందని వివరించింది. పరిశ్రమ వర్గాల అంచనా ప్రకారం ఆన్‌లైన్ గేమర్స్ సంఖ్య దేశంలో 44.2 కోట్లకు చేరుకుందని తెలిపింది. సంఖ్య పరంగా చైనాను మించిపోయినట్టు వివరించింది. భారత్‌లోని డైనమిక్ గేమింగ్ పరిశ్రమ శక్తివంతమైన యువ జనాభా ద్వారా ఆజ్యం పోసిందని.. అపూర్వ వృద్ధికి సిద్ధంగా ఉందని నివేదిక పేర్కొంది. 2021%-%22లో సగటున ఒక్కో గేమర్ ప్రతి వారం ఎనమిదిన్నర గంటల సమయం వెచ్చించారు.

### ప్రధాన ఆదాయ వనరు..

రియల్ మనీ గేమింగ్ (ఆర్ఎంజీ) విభాగం పరిశ్రమలో ప్రధాన ఆదాయ వనరులలో ఒకటిగా అభివృద్ధి చెందుతోందని నివేదిక వివరించింది. 'భారత్‌లోని ఆర్ఎంజీ రంగం 2023లో అనేక సవాళ్లను ఎదుర్కొంది. ప్రభుత్వం 28 శాతం వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) అమలు చేయడం ఈ రంగాన్ని గణనీయంగా ప్రభావితం చేసింది. పన్ను భారం కారణంగా కంపెనీల్లో ఉద్యోగుల తొలగింపు, కొన్ని స్టార్టప్‌లు మూసివేయడానికి దారితీసింది. ఈ సవాళ్లు ఉన్నప్పటికీ గేమింగ్ పరిశ్రమ ఆదాయంలో ఆర్ఎంజీ రంగం 83%-%84 శాతం వాటాను కొనసాగిస్తోంది. ఈ విభాగంలో ప్రతిరోజూ డబ్బులు చెల్లించి ఆడుతున్న 9 కోట్ల మందితోసహా మొత్తం సుమారు 10 కోట్ల మంది ఆన్‌లైన్ గేమర్‌లు ఉన్నారు. ఈ స్థాయి గేమర్‌ల కారణంగా పరిశ్రమ విస్తరణ కొనసాగుతుంది. మొత్తం దీర్ఘకాలిక వృద్ధిపై పన్ను ప్రభావం పరిమితంగా ఉంటుంది. 28 శాతం జీఎస్టీ ప్రభావం తర్వాత కూడా పరిశ్రమలో పెట్టుబడిదారుల సెంటిమెంట్ బలంగా ఉంది. నమోదవుతున్న లావాదేవీలు ఆర్ఎంజీ విభాగం స్థిర వృద్ధిపై విశ్వాసాన్ని ప్రతిబింబిస్తాయి' అని నివేదిక తెలిపింది.

### సమగ్ర ప్రవర్తనా నియమావళి..

ఈ%-%గేమింగ్ ఫెడరేషన్ సమగ్ర ప్రవర్తనా నియమావళిని ఈ సందర్భంగా విడుదల చేసింది. జవాబుదారీతనం, పారదర్శకతను నిర్ధారించడానికి నైతిక ప్రవర్తనకు స్పష్టమైన ప్రమాణాలను పొందుపరిచింది. సైబర్ బెదిరింపులు, నియంత్రణ అనిశ్చితులు, ఆర్థిక ప్రమాదాల వంటి కీలక ప్రమాదాలను ప్రవర్తనా నియమావళి పరిష్కరిస్తుందని గేమింగ్ ఫెడరేషన్ తెలిపింది. ఈ సవాళ్లను తగ్గించడానికి, పరిశ్రమ యొక్క స్థిరత్వం, వృద్ధిని నిర్ధారించడానికి ఉత్తమ అభ్యాసాలను అందిస్తుందని వివరించింది. స్వీయ%-%నియంత్రణను పెంపొందించడానికి, పరిశ్రమ ఉన్నతంగా ప్రమాణాలను నిర్వహించడానికి థర్డ్ పార్టీ ధృవీకరణ అవసరమని నివేదిక స్పష్టం చేసింది. సైబర్ బెదిరింపులు, మోసం, ఇతర అన్యాయమైన పద్ధతుల నుండి గేమర్స్‌ను రక్షించడానికి బలమైన నియంత్రణ యంత్రాంగాలు ఉండాలని అభిప్రాయపడింది.

# మార్కెట్లో లాభాల స్వీకరణ

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం సరికొత్త గరిష్ఠాల వద్ద ట్రేడింగ్ ఆరంభించినప్పటికీ ఇన్వెస్టర్లు మెటల్, ఐటీ, ఆటో షేర్లలో పెద్దఎత్తున లాభాల స్వీకరణకు దిగడంతో భారీగా నష్టపోయాయి. ఫెడ్ రేట్ల తగ్గింపుపై అనిశ్చితి పెరగడం కూడా మార్కె ట్లో ట్రేడింగ్ సెంటిమెంట్‌ను బలహీనపరిచింది. సెన్సెక్స్ 129.72 పాయింట్ల లాభంతో సరికొత్త జీవనకాల గరిష్ఠ స్థాయి 80,481.36 వద్ద ట్రేడింగ్‌ను ప్రారంభించింది. భారీగా ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో సూచీ ఒకదశలో 915.88 పాయింట్లు క్షీణించి 79,435.76 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. ఆఖరి గంటలో జరిగిన కొనుగోళ్లతో సూచీ కాస్త కోలుకున్నప్పటికీ, 426.87 పాయింట్ల నష్టంతో 79,924.77 వద్ద ముగిసింది. దాంతో సూచీ 80,000 కీలక స్థాయిని చేజార్చుకున్నట్లైంది. నిఫ్టీ సైతం సరికొత్త రికార్డు స్థాయి 24,461.05 వద్ద ట్రేడింగ్‌ను ఆరంభించినప్పటికీ.. ఒకదశలో 291.4 పాయింట్లు పతనమైంది. చివరికి 108.75 పాయింట్ల నష్టంతో 24,324.45 వద్ద స్థిరపడింది.అమ్మకాల హోరులో బీఎసఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1.22 లక్షల కోట్లు తగ్గి రూ.450.05 లక్షల కోట్లకు (5.39 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది. ఉదయం సెషన్‌లో సూచీల భారీ నష్టాల కారణంగా మార్కెట్ క్యాప్ కూడా 7 లక్షల కోట్ల వరకు పతనమైంది.

# టాటా, మహీంద్రా ఎస్‌యూవీ ధరలు తగ్గింపు

న్యూఢిల్లీ: డిమాండును ఉద్దీపింపచేయడం కోసం టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా వివిధ ఎస్‌యూవీల ధరను తగ్గించాయి. తమ ప్రధాన ఎస్‌యూవీల్లో హారియెర్ ప్రారంభ ధరను రూ.14.99 లక్షలకు, సఫారీ ధరను రూ.15.49 లక్షలకు తగ్గించడంతో పాటు వివిధ ఎస్‌యూవీ వేరియెంట్లపై రూ.1.4 లక్షల మేరకు అదనపు ప్రయోజనాలు అందిస్తున్నట్టు టాటా మోటార్స్ తెలిపింది. మహీంద్రా ఎక్స్‌యూవీ 700 ఎగ్7 ధరను రూ.2 లక్షల మేరకు తగ్గించడంతో ఇప్పుడది రూ.19.49 లక్షలకు దిగివచ్చింది.

# ఒక వ్యక్తికి రూ.2 లక్షలే అప్పు ఇవ్వాలి: ఎంఫిన్




మైక్రో ఫైనాన్స్ కంపెనీలు(సూక్ష్మ రుణ సంస్థలు) ఒక వ్యక్తికి రూ.2 లక్షలకు మించి అప్పు ఇవ్వకూడదని ఎంఫిన్ (మైక్రో-ఫైనాన్స్ ఇండస్ట్రీ నెట్‌వర్క్) ఆదేశించింది. అదికూడా గరిష్ఠంగా నాలుగు సంస్థలు మాత్రమే ఈ మొత్తాన్ని సమకూర్చాలని స్పష్టం చేసింది. ఈమేరకు తాజాగా మార్గదర్శకాలను విడుదల చేసింది. ఇష్టానుసారంగా రుణాలివ్వడంతో సాధారణ ప్రజలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నట్లు ఎంఫిన్ పేర్కొంది.సూక్ష్మ రుణ సంస్థలు ఇష్టారాజ్యంగా రుణాలు జారీ చేయడం వల్ల, ప్రజలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. దాంతో మైక్రో ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ వద్ద మొండి బకాయిలు పెరుకుపోతున్నాయి. మార్కెట్‌లోని బ్యాంకింగ్ వ్యవస్థలో రుణాలు రానివారు, కొన్ని కారణాల వల్ల బ్యాంకుల్లో రుణాలు తీసుకోవడం కుదరని వారు సూక్ష్మ రుణ సంస్థలను సంప్రదిస్తున్నారు. దాంతో అధికవడ్డీకి ఆశపడి ఆయా సంస్థలు ప్రజలకు రుణాలిస్తున్నాయి. కానీ వాటిని తిరిగి చెల్లించే క్రమంలో సమస్యలు ఎదురవుతున్నాయి. దానివల్ల ప్రజలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. దానికితోడు సంస్థలు ఇచ్చిన అప్పు రికవరీ శాతం తగ్గిపోతుంది. ఈ వ్యవహారాన్ని గుర్తించిన ఎంఫిన్ తాజాగా మార్గదర్శకాలను విడుదల చేసింది.సూక్ష్మ రుణ సంస్థలకు నియంత్రణ వ్యవస్థగా ఎంఫిన్ వ్యవహరిస్తోంది. ఎంఫిన్ తెలిపిన వివరాల ప్రకారం..మైక్రో ఫైనాన్స్ కంపెనీలు ఒక వ్యక్తికి గరిష్ఠంగా రూ.2 లక్షలు మాత్రమే అప్పుగా ఇవ్వాలి. ఈ మొత్తాన్ని నాలుగు సంస్థల వరకు మాత్రమే సమకూర్చాలని తెలిపింది.సూక్ష్మ రుణ సంస్థల వినియోగదార్లుగా దాదాపు రూ.3 లక్షల వార్షికాదాయం గల కుటుంబాలే అధికంగా ఉన్నాయి. గత రెండు దశాబ్దాల కాలంలో ఈ రంగం ఎంతగానో విస్తరించింది. ప్రస్తుతం సూక్ష్మ రుణాల పరిశ్రమకు 7.8 కోట్ల మంది వినియోగదార్లు ఉన్నారు. వీరికి జారీ చేసిన రుణాల మొత్తం రూ.4.33 లక్షల కోట్లకు పైగా ఉందని సమాచారం.

# లక్షలాది అకౌంట్లు.. ఆర్బీఐ ఆశ్చర్యం!!




మోసపూరిత లావాదేవీలు, ఎవర్‌గ్రీనింగ్ రుణాల కోసం ఉపయోగించే బ్యాంకు ఖాతాలు ఇటీవల అధికమయ్యాయి. కొన్ని బ్యాంకులు ఇలాంటి లక్షలాది అకౌంట్లను కలిగి ఉండటంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) ఆశ్చర్యం వ్యక్తం చేసింది.బిజినెస్ స్టాండర్డ్ కథనం ప్రకారం.. "గత రెండు సంవత్సరాల్లో మరింత దృష్టి కేంద్రీకరించిన అంశం.. అంతర్గత ఖాతాల నియంత్రణ, నిర్వహణ. కొన్ని బ్యాంకులకు సరైన కారణం లేకుండా లక్షలాది ఖాతాలు కలిగి ఉన్నాయని మేము గుర్తించాం" అని మంగళవారం బ్యాంకుల చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్లు, ఆడిటర్లతో జరిగిన సమావేశంలో ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ స్వామినాథన్.జె పేర్కొన్నారు.ఈ ఖాతాల్లో కొన్ని మోసపూరిత లావాదేవీలు , రుణాల ఎవర్ గ్రీన్ కోసం వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతర్గత ఖాతాలతో దుర్వినియోగానికి అవకాశం ఉన్నందున వాటిని హేతుబద్ధీకరించాలని, వీలైనంత తగ్గించాలని సీఎఫ్‌లకు స్వామినాథన్ సూచించారు. గత వారం బ్యాంక్ చీఫ్‌లతో జరిగిన సమావేశంలోనూ ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇదే అంశాన్ని లేవనెత్తారు. మ్యూల్ ఖాతాలను (చట్టవిరుద్ధమైన ఖాతాలు), డిజిటల్ మోసాలను అరికట్టాలని కోరారు.

## రూ.1 పన్ను వివాదం పరిష్కారం కోసం

# ఛార్టెడ్ అకౌంటెంట్‌కి రూ.50 వేలు చెల్లింపు!




కేవలం ఒక్క రూపాయి విలువైన పన్ను వివాదం పరిష్కారానికి ఏకంగా రూ.50 వేలు చెల్లించానని ఢిల్లీకి చెందిన ఓ వ్యక్తి చెబుతున్నాడు. ఢిల్లీకి చెందిన అపూర్వ్ జైన్ అనే వ్యక్తి.. ఈ మధ్య ఆదాయపు పన్ను శాఖ నుంచి తనకు నోటీసు అందిందని, పన్ను వివాదం విలువ కేవలం ఒక్క రూపాయి మాత్రమేనని, అయితే దీనిని పరిష్కరించుకునేందుకు తాను ఏకంగా రూ.50,000 వెచ్చించానంటూ సోషల్ మీడియా వేదికగా తన గోడు వెల్లబోసుకున్నాడు. తాను తమాషా చేయడంలేదని, నిజమని పేర్కొన్నాడు.నిరాశ వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా వేదికగా అపూర్వ్ జైన్ పెట్టిన ఈ పోస్టు వైరల్‌గా మారింది. దేశంలో పన్నుల వ్యవస్థ, పన్నుల వివాదాల పరిష్కారంలో ఉన్న సంక్లిష్టతలను ఈ ఘటన తెలియజేస్తోందంటూ పలువురు నెటిజన్లు కామెంట్లు పెట్టారు. చిన్న సమస్యకైనా పెద్ద మొత్తంలో చెల్లింపులు చేయాల్సి వస్తోందని పలువురు పేర్కొన్నారు. ఇది ఆదాయ పన్నుల విభాగం అసమర్థత అని పలువురు విమర్శించారు. కాగా జైన్ పోస్టుపై పలువురు విభిన్నంగా స్పందించారు. సీఏ (ఛార్టెడ్ అకౌంటెంట్) ఫీజు నిర్మాణాన్ని ప్రశ్నించారు. ఆదాయ పన్ను విభాగం పరిస్థితి జోక్ కాకపోతే మరేంటి? అని ఓ వ్యక్తి వ్యాఖ్యానించాడు. ఇక ధనిక రైతులకు ఆదాయపు పన్ను నోటీసులు పంపించే కోసం తాను ఎదురు చూస్తున్నానంటూ ఓ నెటిజన్ రాసుకొచ్చాడు. రూ.50,000 ఛార్జీ చాలా ఎక్కువ, ఈ రోజుల్లో సీఏలు ఏదైనా అడిగేలా ఉన్నారంటూ మరో నెటిజన్ వ్యాంగ్యాస్త్రాలు సంధించారు.ఇదిలావుంచితే పన్ను మినహాయింపులు, తగ్గింపుల కోసం తప్పుడు క్లెయిమ్‌లతో ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయవద్దని చెల్లింపుదారులను ఆదాయపు పన్ను శాఖ హెచ్చరించింది. అటువంటి చర్యలకు పాల్పడితే తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని, జరిమానాలు లేదా జైలు శిక్షకు కూడా దారి తీస్తుందని వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక



# చీర కట్టి చిన్నది భలే క్యూట్ ఉన్నది



అక్కినేని వారి 'మనం' సినిమాలో చిన్న పాత్రలో నటించడం ద్వారా టాలీవుడ్ కు పరిచయం అయిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా. ఊహలు గుసగుసలాడే సినిమాతో హీరోయిన్‌గా మారిన రాశి ఖన్నా తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాలు చేసింది. ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ను సొంతం చేసుకుంది. అయితే స్టార్ హీరోలకు జోడీగా మాత్రం ఈ అమ్మడికి నటించే అవకాశాలు దక్కలేదు. ముందు ముందు ఈ అమ్మడు టాలీవుడ్ లో మళ్లీ బిజీ అవ్వాలని ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ తన సొంతం అంటూ ఈ అమ్మడు నిరూపించింది.ఉఊహలు గుసగుసలాడే సినిమాలో హీరోయిన్‌గా నటించిన ఈ అమ్మడు ఆ తర్వాత వెంటనే జోరు, జిల్ సినిమాల్లో నటించింది. కెరీర్ ఆరంభంలో కాస్త బరువు ఎక్కువగా ఉన్న రాశి ఖన్నా తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో రాణించాలంటే బరువు తక్కువ ఉండాలి, సన్నగా నాజూకుగా ఉండాలని బరువు తగ్గింది. బరువు తగ్గిన తర్వాత రాశి ఖన్నా మరింత అందంగా కనిపించింది. దాంతో యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారింది. ఒకానొక సమయంలో ఖాళీ లేనంత బిజీగా సినిమాలు చేయడం ద్వారా కొన్ని సినిమాలను వదులుకోవాల్సి వచ్చిందట. ఇప్పుడు మాత్రం కోలీవుడ్‌లో ఈ అమ్మడు సినిమాలు చేస్తోంది.ఇండస్ట్రీలో ఈ అమ్మడి జోరు తగ్గిందని అనుకున్న ప్రతిసారీ ఏదో ఒక మంచి సినిమా పడుతుంది. దాంతో తిరిగి పుంజుకుంటూ ఉంది. ప్రస్తుతం టాలీవుడ్‌లో ఈమె సందడి కనిపించడం లేదు. అయినా కూడా భవిష్యత్తులో తిరిగి వరుస సినిమాలు చేయడం ఖాయం అంటూ ఇలాంటి ఫోటోలు చూసిన సమయంలో అనిపిస్తుంది. తాజాగా ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆకట్టుకునే అందంతో పాటు చీర కట్టులో భలే క్యూట్‌గా ఉంది అంటూ నెటిజన్స్ నుంచి ప్రశంసలు దక్కించుకుంటూ ఉంది. అందంతో పాటు అభినయం ఈమె సొంతం. చీర కట్టులో చక్కని క్యూట్ అందం ఈమె సొంతం అని నిరూపితం అయింది.సాధారణంగా హీరోయిన్స్ మోడ్రన్ డ్రెస్ ల్లో, స్కిన్ షో చేసిన ఫోటో షూట్స్ వైరల్ అవుతాయి. కానీ రాశి ఖన్నా ఇలా సింపుల్ గా చీర కట్టులో కనిపించినా వైరల్ అవుతోంది. స్కిన్ షో చేయకుండానే అందంగా కనిపిస్తూ కవ్విస్తున్న రాశి ఖన్నా ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ స్థాయిలో అందంగా కనిపిస్తున్న రాశి ఖన్నాను ఎందుకు టాలీవుడ్ స్టార్ హీరోలు పట్టించుకోవడం లేదు అంటూ ఆమె ఫ్యాన్స్ కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందు ముందు అయినా టాలీవుడ్ లో రాశి ఖన్నా వరుస



# రాయ్ లక్ష్మి కిల్లర్ లుక్ వైరల్



రాయ్ లక్ష్మి ఏం చేసినా స్పైసీగా ఉంటుంది. తాజాగా రాయ్ లక్ష్మీ షేర్ చేసిన ఓ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో మంటలు పెడుతోంది. సోషల్ మీడియాల్లో ఈ కొత్త లుక్ క్షణాల్లో వైరల్ గా మారింది. అభిమానులు లైక్ లు క్లిక్ లతో హెూరెత్తిస్తున్నారు. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో గుబులు పెంచుతోంది. / కొన్ని వరుస పరాజయాల తర్వాత రాయ్ లక్ష్మి నటన పరంగా ప్రయత్నాలకు ఫుల్ స్టాప్ పడింది. ఇటీవల ఈ భామ కేవలం ఫోటోషూట్లతో కాలక్షేపం చేస్తోంది. రాయ్ లక్ష్మి ఫోటోషూట్లకు నెట్ లో బోలెడంత గిరాకీ ఉంది. తాజా ఫోటోషూట్ లో బ్లాక్ సూట్ ధరించి అందాలను ఆరాంగా ఆరబోస్తోంది. లక్ష్మి రాయ్ తిరిగి ఫామ్ లోకి వచ్చేసింది అంటూ అభిమానులు సంబర పడుతున్నారు. కాంచన మాల కేబుల్ టీవీ చిత్రంతో టాలీవుడ్ లో ప్రవేశించిన రాయ్ లక్ష్మీ తెలుగు-తమిళంలో బిజీ ఆర్టిస్టుగా కొనసాగింది. ఆ తర్వాత జూలీ 2తో బాలీవుడ్ లోను ప్రవేశించింది. అయితే అక్కడ ఆశించిన విజయాలు దక్కలేదు. ఆ తర్వాత వెబ్ సిరీస్ పాయిజన్ 2లో నటించి వీక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఇక తమిళ సినిమాల్లోకి కర్కా కసదర తో రంగ ప్రవేశం చేసింది. తెలుగు చిత్ర పరిశ్రమతో పోలిస్తే తమిళ సినిమా రంగంలోనే లక్ష్మీకి ఎక్కువ అవకాశాలు వచ్చాయి. జాతకాల పిచ్చి ఉన్న రాయ్ లక్ష్మి జ్యోతిష్కులను సంప్రదించి సమస్యలు లేని కాలం తర్వాత ఆమె తమిళ చిత్ర పరిశ్రమలో తిరిగి ప్రవేశించింది. అక్కడ అనేక విజయవంతమైన చిత్రాలలో నటించింది. వెండితెరపై తన అద్భుతమైన అందంతో ప్రేక్షకులను ఆకర్షించింది. రాయ్ లక్ష్మి గత సంవత్సరం ది లెజెండ్ చిత్రంలో అరుల్ శరవణన్‌తో కలిసి ఒక విలక్షణమైన పాటలో నర్తించి అందరి దృష్టిని ఆకర్షించింది. రాయ్ లక్ష్మీ తెలుగులో ఖైదీనంబర్ 150 లో రత్తాలు సాంగ్ లో నర్తించింది. ఆ తర్వాత చాలా సినిమాల్లో అవకాశాలొచ్చాయి.




# తుడరుమ్ రివ్యూ

ఈ మధ్య మలయాళంలో సూపర్ హిట్‌గా నిలిచిన సినిమాలను తెలుగులో రిలీజ్ చేస్తున్న ట్రెండ్ బాగా ఎక్కువైంది. ఒక్కోసారి తమ సినిమాల మీద నమ్మకం ఉంటే ఆ సినిమాలతో పాటే తెలుగులో కూడా రిలీజ్ చేస్తున్నారు. అలా మోహన్‌లాల్ హీరోగా నటించిన 'తుడరుమ్' అనే సినిమా నిన్న మలయాళంలో రిలీజ్ కాగా ఈ రోజు తెలుగులో రిలీజ్ అయింది. శోభన మోహన్‌లాల్ సరసన నటించగా, భారతీ రాజా సహా పలువురు మలయాళ స్టార్ యాక్టర్స్ నటించారు. మరి ఈ సినిమా ఎలా ఉంది? తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుందా లేదా? అనేది ఇప్పుడు మనం రివ్యూలో చూద్దాం.

**కథ:**


షణ్ముగం అలియాస్ బెంజి(మోహన్ లాల్) కేరళలోని పెరునాడ్ ప్రాంతంలో టాక్సీ నడుపుతూ జీవితం గడుపుతూ ఉంటాడు. భార్య(శోభన) సహా ఇద్దరు పిల్లలతో సాఫీగా సాగిపోతున్న జీవితం, అయితే అనుకోకుండా ఒక మర్డర్ కేసులో ఇరుక్కోవాల్సి వస్తుంది. అయితే తన కుమారుడు కనిపించడం లేదని తెలుసుకొని, కుమారుడిని ట్రేస్ చేసే పనిలో పడగా, తన కొడుకును చంపి పాతిపెట్టిన వ్యవహారంలో తాను కూడా ఇన్వాల్వ్ అయి ఉన్నానని తెలుసుకుంటాడు. అసలు తన కొడుకును ఎవరు చంపారు? ఎందుకు చంపాల్సి వచ్చింది? చివరికి తన చేతనే ఎందుకు శవాన్ని మాయం చేయించాలని ప్రయత్నించారు? అసలు బెంజి పూర్వాశ్రమం ఏమిటి? తన భార్య మొదటి భర్త ఎవరు? అనేది ఈ సినిమా కథ.

**విశ్లేషణ:**

సినిమా ఓపెనింగ్ ఈ మధ్యకాలంలో కేరళలో జరిగిన ల్యాండ్‌స్లైడ్ తలపించే దృశ్యాలతో మొదలవుతుంది. ఇదేదో కొత్తగా ఉందని అనుకుంటూ ఉండగానే, అదేమీ లేదని దర్శకుడు చెప్పే ప్రయత్నం చేశాడు. ఒక తండ్రి, ఒక తల్లి, ఒక కుమారుడు, ఒక కుమార్తె సాఫీగా సాగిపోతున్న జీవితం. అనుకోకుండా వీరి జీవితంలో కొన్ని కుదుపులు వస్తాయి. ఆ తర్వాత వాటి నుంచి బయటపడేందుకు హీరో సహా కుటుంబం ఎలా ప్రయత్నించింది అనేది మెయిన్ పాయింట్. అయితే ఇక్కడ ఫ్యామిలీ మధ్య ఎమోషన్స్ క్రియేట్ చేసే విషయంలో దర్శకుడు పూర్తిస్థాయిలో సఫలం కాలేదు. దానికి తోడు ఫస్ట్ హాఫ్ కథ సాగుతున్న ఫీలింగ్ మరియు దారణంగా అనిపిస్తుంది. ఎందుకు కథను ఎక్కడెక్కడో తిప్పుతున్నాడని అనుమానాలు కూడా ప్రేక్షకులకు కలుగుతాయి. అయితే ఎప్పుడైతే ఇంటర్వెల్ వస్తుందో, ఇక అప్పటినుంచి కథ వేగం పుంజుకుంటుంది. కానీ ట్విస్ట్ రివీల్ అయిపోయిన తర్వాత ప్రేక్షకులను ఎంగేజ్ చేసేలా కథ రాసుకోవడంలో దర్శకుడు తడబడ్డాడు. నిజానికి హీరో కుమారుడిని చంపేసి, ఆ నింద హీరో కుటుంబం మీద వేయడానికి ప్రయత్నిస్తారు. ఆ ప్రయత్నిస్తున్న క్రమంలో తన కుటుంబం మీద పడ్డ నిందను తొలగించడం కంటే ఎక్కువగా పగ తీర్చుకోవడం మీద హీరో ఫోకస్ పెట్టాడు. బహుశా తన కుటుంబాన్ని కాపాడుకుంటూ వస్తే దృశ్యం ఫ్రాంచైజ్ ఛాయలు దీని మీద పడతాయని భావించాడో ఏమో తెలియదు. కానీ ఆ విషయంలో దర్శకుడు చాలా జాగ్రత్త పడ్డాడు. కానీ ఇలా లైన్ తీసుకున్నా కూడా దాన్ని మరింత ఎలివేట్ చేసేలా రాసుకుని ఉండొచ్చు. కానీ హీరో ఎలివేషన్స్ మీదనే ఎక్కువగా ఫోకస్ పెట్టాడు దర్శకుడు. చివరిలో అడవి నుంచి వచ్చిన అడవి ఏనుగులా విరుచుకుపడతాడు హీరో. ఆ దానికోసమే ఈ కథంతా రాసుకున్నారేమో అనే ఫీలింగ్ కలిగితే అది మన తప్పు కాదు. నిజానికి ఏనుగుల కుటుంబంతో హీరో కుటుంబాన్ని చూపిస్తూ, ఒక గుండె ఏనుగు తప్పిపోతే ఆ గుండె ఏనుగు కోసం ఆ ఏనుగుల గుంపు పడే తపనను సింబాలిక్‌గా చూపించిన విధానం బాగుంది. అలాగే కొన్ని డీటెయిల్స్ అబ్బురపరుస్తాయి. కానీ ఫస్ట్ హాఫ్ సాగదీయడం, ఎమోషన్స్ ఎస్టాబ్లిష్ చేయడంలో తడబడటం కారణంగా ఈ సినిమా మన ప్రేక్షకులకు ఎక్కడం కష్టమే. అలా అని మంచి సినిమా కాదా అంటే అలా అని కూడా అనలేను. ఎందుకంటే టెక్నికల్‌గా ఈ సినిమాను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో టీం కష్టపడింది. అన్నట్టు, ఈ సినిమా టైటిల్‌కి అర్థం కొనసాగింపు లేదా కొనసాగుతోంది అంటే ఈ సినిమాకి సీక్వెల్ ఉండే అవకాశాలు మిక్కిలి ఎక్కువే.

**నటీనటుల విషయానికి వస్తే:**

ఈ సినిమాలో మోహన్‌లాల్ ఎప్పటిలాగే విశ్వరూపం చూపించాడు. శోభన సహా మలయాళ నటీనటులందరూ ఆకట్టుకునేలా నటించారు. ముఖ్యంగా సీఐఎస్ఐ పాత్రలలో నటించిన నటీనటులు ఇద్దరూ తమ పాత్రలతో సినిమాను చాలా వరకు నడిపించారనడంలో సందేహం లేదు. ఇక ఆ తర్వాత దీనికి సీక్వెల్ కోసమో ఏమో తెలియదు, కానీ విజయ్ సేతుపతి ఫోటోలు వాడారు. బహుశా సెకండ్ పార్ట్‌లో ప్లాన్ చేసే అవకాశం ఉందేమో. టెక్నికల్ టీం విషయానికి వస్తే: షాజీ కుమార్ సినిమాటోగ్రఫీ వర్క్ ఈ సినిమాకి ప్రధానమైన ప్లస్ పాయింట్. వరదల కారణంగా ఏర్పడిన బీభత్సాన్ని డ్రోన్ షాట్స్‌తో కవర్ చేసిన తీరు, నైట్ షాట్స్‌ను, లైటింగ్‌ను మ్యానేజ్ చేసిన విధానం అభినందనీయం. అలాగే సినిమాకి సంబంధించి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సౌండ్ డిజైన్ కూడా ప్రధానమైన ప్లస్ పాయింట్స్‌లో ఒకటిగా చెప్పవచ్చు. ఎడిటింగ్ టేబుల్ మీద ఇంకా కష్టపడి ఉంటే ఫలితం ఇంకా తెలుగు ప్రేక్షకులకు కూడా వర్కౌట్ అయ్యేలా ఉండేదేమో.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332